సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 | గురువారం 22 అక్టోబర్ 2026

గుంతకల్లులో...
వీర మహిళ ఆదిలక్ష్మి బరి లోకి రెడీ..!!

.....గుంతకల్లు 24 వ వార్డు జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా రాయల్ రంగా సతీమణి ఆదిలక్ష్మి ఖరారు.

గుంతకల్ అక్టోబర్ 21 సీమ వార్త.



పట్టణంలోని 24 వ వార్డు జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా జనసేన పార్టీ ఎన్నికల నిర్వహణ సభ్యుడు రాయల రంగా గారి సతీమణి ఆదిలక్ష్మి పేరును అధిష్టానం ఖరారు చేసింది ఈ మేరకు బుధవారం నియోజవర్గ సమన్వయకర్త వాసగిరి మణికంఠ కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా బీఫామ్ అందుకున్నారు ఈ అవకాశం కల్పించినందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి నియోజకవర్గ బాధ్యుడు వాసగిరి మణికంఠ గారికి కృతజ్ఞతలు తెలిపారు స్థానిక మున్సిపల్ ఎన్నికలలో కూటమి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు



ప్రజల భద్రతే లక్ష్యంగా
పోలీసుల విధులు..!!

.....పోలీసు అమరు వీరుల త్యాగాలు, ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుందాం...విధుల్లో పునరంకితమవుదాం.

.....అనంతపురం రేంజ్ ఐజిపి డాక్టర్ షెముషి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంయుక్త పిలుపు.

.....జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం

అనంతపురం, అక్టోబర్ 21 సీమ వార్త

సమాజ భద్రత, రక్షణల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితం అవుదామని అనంతపురం రేంజ్ ఐజిపి డాక్టర్ షెముషి జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుండి ఐజిపి, ఎస్పీలు గౌరవ వందనం స్వీకరించి అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అసిస్టెంట్ కలెక్టర్ సుయష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ 1959 సంవత్సరం అక్టోబర్ నెల 21 వ తేదీన లడక్ ప్రాంతంలో మన దేశ మిలటరీ బలగాలకు చైనా దళాలకు భీకర యుద్ధం జరిగింది. ఆ సందర్భంగా మన వీర జవానులు 10 మంది మరణించారు. అప్పటి నుండి అమరులైన వారి జ్ఞాపకార్థం పోలీసు అమరవీరుల వారోత్సవాలు మరియు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోన్న విషయం మీకు వివరించడం నా బాధ్యతగా భావిస్తున్నానరు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పోలీసుశాఖలోని కారుణ్య నియమకాలు దాదాపుగా పూర్తీ చేశాం. సమాజం కోసం అహర్నిశలు శ్రమించి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు చేస్తున్న పోలీసు కుటుంబాల శ్రేయస్సు ముఖ్యం. - మిగతా3లో







పెషేంట్‌కు సంతృప్తి కరమైన వైద్యం అందాలి..!!

.....వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

.....ఆసుపత్రిలో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి

....పేషెంట్లకు మెడిసిన్ సమస్య రాకుండా చూడాలి

.....జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, అక్టోబర్ 21 సీమ వార్త

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రభుత్వ సర్వజన వైద్యశాల, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ...జిల్లా నలుమూలల నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు ఎక్కువమంది వస్తుంటారని వైద్యులు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాల న్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు పేదవాళ్లు ఉంటారని, - మిగతా3లో



మడకశిర లో... జన సైన్యం బరి కి రెడీ..!!

.... పార్టీలో చేరిక... ఆపై బీ ఫారం అందజేత.. చక చక సాగిన తంతు.

.... హిందూపురం పార్లమెంటు సమన్వయకర్త లు నవీన్ నిచ్చల్, చిలకం మధు ల ఆధ్వర్యంలో కార్యక్రమాలు.





మడకశిర అక్టోబర్ 21 సీమ వార్త



జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మరియు హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త నవీన్ నిశ్చల్ ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గానికి చెందిన శారదా జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి విచ్చేసిన శారదా (గుండుమల్లి రాధాకృష్ణ)ని ఇరువురు నాయకులు సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, మడకశిర నగర పంచాయతీ చైర్మన్ అభ్యర్థిగా శారదా పేరును చిలకం మధుసూదన్ రెడ్డి , నవీన్ నిశ్చల్ అధికారికంగా ప్రకటించి, ఆమెకు బీఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి జిల్లాలో కూటమి పార్టీల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులందరినీ ప్రజలు తమ అమూల్యమైన ఓటుతో ఘన విజయం సాధించేలా ఆశీర్వదించాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న అరాచకాలు, ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం కూడా ప్రజల్లో భయాందోళనలు సృష్టించి, అరాచక పద్ధతుల ద్వారా రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలపాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఆకుల ఉమేష్,గుండుమల్లి తిప్పేస్వామి మీ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముడి పడిన మూడో సెట్... వైసిపి ఫస్ట్ నామినేషన్ సక్సెస్.

.....మండలపల్లి 1 నుంచి వైసిపి నామినేషన్ ఆమోదం.

.... వైసిపి ఎంపీటీసీ నామినేషన్ చింపివేతపై స్పందించిన పార్టీ జిల్లా అధ్యక్షురాలు.



గోరంట్ల అక్టోబర్ 21 సీమ వార్త. స్థానిక సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలపల్లి 1 వ ఎంపీటీసీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కృష్ణవేణి నామినేషన్ వేయడానికి తన భర్తతో కలిసి వస్తుండగా మార్గమధ్యంలో కొందరు టిడిపి శ్రేణులు అటకాయించి వారి వద్ద నుంచి నామినేషన్లు లాక్కొని పారిపోయారు. అయితే అక్కడ నుంచి నామినేషన్ నిర్వహిస్తున్న ఎంపీడీవో కార్యాలయం వద్దకు 4.30 గంటలకు చేరుకొని రిటర్నింగ్ అధికారికి వైసిపి ఎంపిటిసి అభ్యర్థి కృష్ణవేణి తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ నేపథ్యంలో అదే మండలపల్లి 1 వ టిడిపి ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భాస్కర్ రెడ్డితో కలిసి టిడిపి నేత సుబ్బారెడ్డి ఆర్వో కార్యాలయంలోకి వచ్చి సమయం ముగిసిన తర్వాత ఎలా మీరు వారి నామినేషన్ పత్రాలను తీసుకుంటారని ఒకసారిగా రిటర్నింగ్ అధికారి చేతుల నుంచి వైసిపి అభ్యర్థి పత్రాలను లాక్కొని చిప్పివేస్తున్న సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనతో స్పందించిన పోలీసులు టిడిపి నాయకులను బయటికి పంపించేశారు. అయితే తమ వెంట తెచ్చుకున్న మూడవ నామినేషన్ పత్రాల సెట్ ను నిర్దేశించిన సమయం కంటే ముందుగా ఇవ్వడంతో రిటర్నింగ్ అధికారి వారి నామినేషన్ను ఆమోదించడం జరిగింది. దీంతో గోరంట్ల మండలంలో నీ 22 ఎంపీటీసీలకు గాను మొదటి నామినేషన్ ఆమోదించినట్లు అయింది.

గోరంట్ల చేరుకున్న వైసిపి జిల్లా అధ్యక్షురాలు...

మండల పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ ఆఫీసర్ చేతిలోని వైసీపీ అభ్యర్థి నామినేషన్ పత్రాలను లాక్కుని చిప్పివేశారన్న సమాచారం మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ హుటాహుటిన గోరంట్లకు చేరుకొని పార్టీ శ్రేణులతో జరిగిన విషయాలు ఆరా తీస్తూ చర్చించిన సంఘటన చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేయబోవు కార్యక్రమాలకు నేను హాజరవుతానని నేను దగ్గరుండి వేయిస్తానని పార్టీ శ్రేణులకు హామీ ఇచ్చి వెళ్లినట్లు సమాచారం.లూరు-1, సుజాత, 2 తాపేశ్వరం ఎంకన్న బాబు, బిజెపి తరపున రామవరం-1 మండల లక్ష్మీ ప్రసన్న దేవి, 2 తేనెల శ్రీనివాస్ నామినేషన్లు దాఖలు చేయగా పులగుర్త జనసేన తరపున కోసూరి రమేష్, మరో ముగ్గురు అభ్యర్థులు ఇండిపెండెంట్ గా నామినేషన్ దాఖలు చేశారు.

అత్యధికంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 14 నామినేషన్లు దాఖలు





తెలుగుదేశం పార్టీ ఒక నామినేషన్

ప్రశాంతంగా మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ

కట్టుదిట్టంగా పోలీసుల భద్రతాచర్యులు

ఓబులదేవరచెరువు (అక్టోబర్22)సీమవార్త: ఓడి చెరువు మండలంలో మొదటి రోజు ఎంపీటీసీ అభ్యర్థులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 14 నామినేషన్లు దాఖలు చేసింది.తెలుగుదేశం పార్టీ తరపున ఒక నామినేషన్ మాత్రమే దాఖలు అయింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మొదటి రోజు బుధవారం నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగింది.ఎన్నికల ఆర్వో రాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇతర సిబ్బంది నామినేషన్ల పత్రాలను అభ్యర్థుల నుంచి స్వీకరించారు. ఎస్సై మల్లికార్జున రెడ్డి నామినేషన్ల ప్రక్రియకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గట్టి బందోబస్తు తన సిబ్బందితో ఏర్పాటు చేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీటీసీ అభ్యర్థులుగాదకృష్ణ వర్ధన్ బిసి చింతమానుపల్లి,నిర్మల (ఓసి)డబరువారిపల్లి, ఆర్.శ్యామల(ఓసి) డబురువారిపల్లి, ఆర్ శ్యామల (బీసీ)ఇనుగులూరు, ఆనంద్ నాయక్(ఎస్టి) కొండకమార్ల-1,సురేంద్ర నాథ్ రెడ్డి(ఓసి) కొండకుమర్ల-2,అశ్వర్థమ్మ(బిసి)మిట్టపల్లి, అశ్వథమ్మ(బిసి) ఇనగలూరు, నారాయణమ్మ(బిసి) మిట్టపల్లి,శైలజ(బిసి) తంగేడుకుంట, మమత (బిసి)తంగేడుకుంట, కుర్లి.దామో దర్ రెడ్డి(ఓసి) తిప్పేపల్లి, కుర్లి నర్సిరెడ్డి(ఓసి) తిప్పేపల్లి,సహారాబాను (బీసీ)టి.కుంట్లపల్లి,కే హరిత(బిసి)వెంకటాపురం నామినేషన్లను వేశారు.తెలుగుదేశం పార్టీ తరపున పిట్టా ఓబుల్ రెడ్డి ఓడి చెరువు-1కు నామినేషన్ పత్రాన్ని సమర్పించారు.ఎం. కిష్టప్ప అనే వ్యక్తి ఓడి చెరువు-2 కి స్వతంత్ర అభ్యర్థిగాను,బిజెపి తరపున రెండు నామినేషన్ పత్రాలను సమర్పించారు.యు. సురేష్ కుమార్ ఓడి చెరువు-1 కు కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ను సమర్పించారు.మొదటి రోజు ఎలాంటి అవాంతరం లేకుండా నామినేషన్ల స్వీకరణ ముగిసింది.ఎస్సై మల్లికార్జున రెడ్డి నామినేషన్ల ప్రక్రియకు గట్టి భద్రతచేపట్టారు. స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ నుంచి స్టేట్ బ్యాంక్ వరకు దుకాణాలను మూయించారు.అలాగే నామినేషన్ల స్వీకరణ కార్యాలయం నుంచి 100 మీటర్ల వరకు గుంపులుగా జనాలు ఉండకూడదని ఆంక్షలు విధించారు. మొదటిరోజు 18 నామినేషన్లు వివిధ పార్టీల తరపున అభ్యర్థులు సమర్పించగా మరో రెండు రోజుల్లో టిడిపి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మరింత మంది అభ్యర్థులు నామినేషన్లు వేస్తారని ప్రజలు భావిస్తున్నారు. అయితే ఎంపీపీ అభ్యర్థులుగా వైయస్సార్,టిడిపి తరపున ఇంకా ఖరారు కాకపోవడంతో మరో రెండు రోజుల్లో ఆశావాహులు మరింత మంది నామినేషన్లు వేసే అవకాశం ఉంది.

ఓటు వేయకుండానే పదవులు దక్కించుకున్నారు

కూటమి నేతలపై రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆరోపణలు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 21, (సీమవార్త): ప్రజలు ఓటు వేయకుండానే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సోదరుడు రాఘవరెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా, కూటమి పార్టీలకు చెందిన 52 మంది నేతలు కౌన్సిలర్లుగా ఎన్నికయ్యారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆరోపించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, కౌన్సిలర్ పదవికి రూ.20 లక్షలు, జెడ్పీటీసీకి రూ.50 లక్షలు, ఎంపీటీసీకి రూ.10 లక్షలు, ఎంపీపీకి రూ.2 కోట్లు, కొత్తపల్లె సర్పంచ్ పదవికి రూ.5 కోట్లు చొప్పున ధరలు నిర్ణయించారని విమర్శించారు. పదవులకు ధరలు నిర్ణయించి, డబ్బులు చెల్లించిన వారికి పదవులు కట్టబెట్టే పరిస్థితి తీసుకొచ్చారని ఆరోపించారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమైన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను నామినేషన్లు వేయకుండా, పరిశీలనకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని రాచమల్లు అన్నారు. రెండు రోజుల క్రితం జరిగిన లాఠీచార్జిలో రాజశేఖర్ కుడి కన్ను తీవ్రంగా దెబ్బతిందని, గౌతమ్‌రెడ్డికి తల పగిలిందని, వంశీ కాలికి గాయమైందని తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోందని, బుధవారం తెల్లవారుజాము నుంచే తమ పార్టీ కార్యకర్తలను పోలీసులు నిర్బంధించారని ఆరోపించారు. ఎంపీపీ అభ్యర్థి కల్లూరు నాగేంద్రారెడ్డిని పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లారని, తనను, శెట్టిపల్లె ప్రభాకర్‌రెడ్డిని సైతం గృహనిర్బంధం చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 30 గ్రామ పంచాయతీల్లో తమ పార్టీ అభ్యర్థులకు బకాయిలేదని ధ్రువపత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, 33 ఎంపీటీసీ స్థానాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని రాచమల్లు ఆరోపించారు. నామినేషన్లు వేయడానికి వెళ్లే అభ్యర్థులను మార్గమధ్యంలో పోలీసులు అడ్డుకుంటున్నారని, కార్యాలయాలకు చేరుకున్న వారిపై టీడీపీ నాయకులు దాడులు చేసి నామినేషన్ పత్రాలను చించివేస్తున్నారని విమర్శించారు. వరదరాజులరెడ్డి కుటుంబ సభ్యులు మూడు తరాలుగా రాఘవరెడ్డిని పదవిలోకి తీసుకురావడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రజల మద్దతు పొందకుండా పదవులు దక్కించుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని రాచమల్లు అన్నారు. ఎన్నికల సమయంలో తమ ప్రాంతాలకు వచ్చే నాయకులను ప్రజలు ఏ విధంగా పదవులు పొందారని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అనాథగా మిగిలిన మృతదేహానికి ఆత్మీయ వీడ్కోలు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 21, (సీమవార్త): రైలు ప్రమాదంలో మృతిచెందిన గుర్తుతెలియని వ్యక్తికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు మానవత్వంతో స్పందించి, హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో మృతదేహానికి గౌరవప్రదంగా అంతిమ వీడ్కోలు పలికి తమ సేవా నిరతిని చాటుకున్నారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉన్న మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో పోలీసు సిబ్బంది మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ పట్టణ అధ్యక్షుడు సుబహాన్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించిన ఆయన ఫౌండేషన్ సభ్యులతో కలిసి హిందూ శ్మశానవాటికలో సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, పట్టణ అధ్యక్షుడు సుబహాన్, సతీష్, గౌస్, రసూల్, బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. సమాజంలో ఎవరూ లేని వారి మృతదేహాలకు సైతం గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మానవత్వమే ప్రధాన లక్ష్యంగా భావించి, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడంతో పాటు, నిరాధారులైన మృతులకు ఆత్మీయ వీడ్కోలు పలకడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ నిరంతరం ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తోందని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. బంధువులు లేని వ్యక్తికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.

మడకశిరలో కూటమి ఎన్నికల ప్రచారం షురూ: నేడు శివాలయం వద్ద ప్రత్యేక పూజలతో శ్రీకారం

ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు

మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర అక్టోబర్ 21 సీమ వార్త మున్సిపాలిటీ పరిధిలో కూటమి విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారానికి రంగం సిద్ధమైంది. ఇందులో భాగంగా గురువారం ఉదయం శివాలయం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలోనూ, కూటమి ఆధ్వర్యంలోనూ మనం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే, మన కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా జనసేన పార్టీ గుర్తు అయిన 'గ్లాసు' సింబల్‌ను ప్రజలకు మరింత చేరువయ్యేలా విస్తృతంగా ప్రచారం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శారదా రాధాకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, కన్వీనర్ నాగరాజు, టిడిపి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తి పారవశ్యంలో ప్రొద్దుటూరు.. కనుల పండువగా శమీ వృక్ష పూజలు

విజయదశమి వేడుకల్లో ఆలయాల వద్ద భక్తుల సందడి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 21(సీమ వార్త) : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రొద్దుటూరు పట్టణంలోని పలు ఆలయాల్లో మంగళవారం శమీ దర్శన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా కొర్రపాడు రోడ్డులోని శమీ వృక్షం వద్దకు తీసుకెళ్లారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో పండుగ వాతావరణం నెలకొంది.మెయిన్ బజార్‌లోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, పాత మార్కెట్‌లోని మహాలక్ష్మీ సమేత చెన్నకేశవస్వామి ఆలయం, రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయం, శాస్త్రినగర్‌లోని రాజరాజేశ్వరి దేవి ఆలయం, వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణస్వామి ఆలయంలోని చాముండేశ్వరి అమ్మవారి ఆలయం, హౌసింగ్ బోర్డులోని పెద్దమ్మతల్లి ఆలయం, రామేశ్వరంలోని రామలింగేశ్వరస్వామి, అమృతేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లను విజయలక్ష్మీ దేవి అలంకారంలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా శమీ దర్శన కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు కాయలు, కర్పూరాలు సమర్పించి తమ కుటుంబాలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. ఆలయాల పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. రాత్రి శివాలయం సర్కిల్ వద్ద నిర్వహించిన బాణసంచా పేలుళ్లు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రంగురంగుల వెలుగులు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఘనంగా వాసవీ అమ్మవారి తొట్టి మెరవణి మెయిన్ బజార్‌లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి రాత్రి తొట్టి మెరవణి మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై అమ్మవారిని కొలువుదీర్చి ఆలయ పురవీధుల్లో ఊరేగింపు చేపట్టారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. శమీ దర్శనాలు, ప్రత్యేక పూజలు, ఊరేగింపులతో ప్రొద్దుటూరులో విజయదశమి వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక సమావేశం దిగ్విజయం స్థానిక పోరులో కూటమి అభ్యర్థుల సమరానికి సై

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి!



మడకశిర అక్టోబర్ 21 సీమ వార్త పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆగలి మండల ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులు మరియు కూటమి నాయకుల ప్రత్యేక సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా విచ్చేసి దిశానిర్దేశం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించుకోవడమే ధ్యేయంగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఆగలి మాజీ జెడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పే స్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచ్చు యాదవ్ , రెస్టారెంట్ శివకుమార్ , మాజీ ఎంపీపీ బసవరాజు, మాజీ సర్పంచ్ శివలింగప్ప,మండల కూటమి కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయంవంతం చేశారు.

అక్రికేషన్ కార్డు ఉన్నవాళ్ళకే ఎలక్షన్ పాసు...

ఐడెంటి కార్డులు చెల్లవు అని అంటున్నా ఎన్నికల అధికారి మరియు యాడికి ఎంపీడీవో



యాడికి అక్టోబర్ 21 (సీమ వార్త) యాడికి మండలం లో విలేకరులుగా కొనసాగుతున్న కొంతమందికి అక్రికేషన్ కార్డు ఉన్న వాళ్ళకే ఎలక్షన్ పాసులు ఇస్తామంటున్న ఎలక్షన్ అధికారి శామీమ్ బాషా, ఎంపీడీఓ వీర్రరాజు.. ఉదయం ఒక మాట, సాయంత్రం ఒక మాట చెబుతున్న అధికారులు. ఉదయం అక్రికేషన్ కార్డు లేకున్నా పాసులు జారీ చేసారు సాయంత్రం అక్రికేషన్ కార్డు ఉన్నవాళ్లకు మాత్రమే ఎలక్షన్ పాస్ చేస్తాము అని అంటున్నారు ఒక్కరి విషయం లో ఒక విధంగా మరికొందరి విషయంలో వేరే విధంగా ఎందుకు సార్ ఇలా అని అడిగితే ఆ విధంగా మేము చేయలేదు ఎవరికి చేశామో వారిని తీసుకురండి మీరే నేను రద్దు చేస్తానంటున్నారు. విలేకురాలకే ఇలా చేస్తే ఇక ఎలక్షన్ డ్యూటీ ఎలా చేస్తారో అని చర్చణీయంసంగా మారింది.

కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్ దాఖలు



మడకశిర అక్టోబర్ 21 సీమ వార్త ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల కార్యక్రమంలో భాగంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా గుడిబండ మండలంలోని గుడిబండ 1, మందలపల్లి, కొంకల్లు, ముత్తుకూరు, గుణే మోరబాగల్ ,ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్ ప్రక్రియలో భాగంగా మొదటి రోజు నామినేషన్ వేయడం జరిగిందని మండల కన్వీనర్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీలు కాంతరాజు, ఎల్కే నర్సింహప్ప కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఫ్యూచర్ స్టార్స్ క్రికెట్ అకాడమీ క్రీడాకారులకు ఘనంగా సత్కారం.



ధర్మవరం అక్టోబర్ 21,సీమ వార్త : ఫ్యూచర్ స్టార్స్ క్రికెట్ అకాడమీ కి చెందిన ప్రతిభావంతులైన క్రీడాకారిణులు ఆహ్లాద, జష్మిత రెడ్డి ఎస్జీఎఫ్ (ఎస్ జి ఎఫ్) అండర్-17 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు బీజేపీ కార్యాలయంలో వీరిని ఘనంగా సత్కరించారు. ఎస్జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) నిర్వహించిన ఎంపిక పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, అండర్-17 జట్టులో స్థానం సంపాదించుకున్న ఆహ్లాద, జష్మిత రెడ్డిలను హరీష్ బాబు శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. మన ధర్మవరం నుండి ఇలాంటి క్రీడా ఆణిముత్యాలు వెలుగులోకి రావడం నియోజకవర్గానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. వీరి ప్రయాణం జాతీయ స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు గారు మాట్లాడుతూ, క్రీడాకారులకు ఎటువంటి సహాయం కావాలన్నా సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, క్రీడాకారుల అభివృద్ధికి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇస్తూ క్రీడాకారులకు ధైర్యాన్ని ఇచ్చారు. అదేవిధంగా, క్రీడాకారిణులను ఇంతటి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన ఫ్యూచర్ స్టార్స్ క్రికెట్ అకాడమీ కోచ్ భరత్ ని కూడా హరీష్ బాబు ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. పిల్లలను క్రీడల్లో ప్రోత్సహిస్తూ అండగా నిలిచిన ఆహ్లాద తండ్రి ఎం. నాగేంద్ర, జష్మిత రెడ్డి తండ్రి ?జి. హెచ్ శ్రీరాం రెడ్డి లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారిణుల తల్లిదండ్రులు, కోచ్ భరత్ మరియు స్థానిక ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అగస్త్యేశ్వరస్వామిని దర్శించుకున్న న్యాయమూర్తులు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 21, (సీమవార్త): పట్టణ నడిబొడ్డున ఉన్న శ్రీ అగస్త్యేశ్వరస్వామి ఆలయాన్ని బుధవారం పలువురు న్యాయమూర్తులు సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. రాజంపేట మూడో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. ప్రవీణ్ కుమార్, కడప ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కె. ప్రత్యూష కుమారి, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కె. సురేంద్రారెడ్డి ఆలయాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి ఛైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలకమండలి సభ్యులు, అర్చకులు న్యాయమూర్తులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలతో పాటు స్వామివారు, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

నా నామినేషన్‌పై తప్పుడు ప్రచారం మానుకోవాలి

టీడీపీ నేతలకు రమాదేవి హితవు




ప్రొద్దుటూరు, అక్టోబర్ 21, (సీమవార్త): మున్సిపల్ ఎన్నికల్లో 39వ వార్డు నుంచి తాను నామినేషన్ ఉపసంహరించుకున్న విషయంపై టీడీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సతీమణి రమాదేవి ఆరోపించారు. బుధవారం ఆమె మాట్లాడుతూ, 52 వార్డులకు గాను 51 వార్డుల్లో వైసీపీ అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకుని, పత్రాలను చించివేశారని విమర్శించారు. వైసీపీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పోరెడ్డి నరసింహారెడ్డితో పాటు ఇతర అభ్యర్థులపై దాడులు చేశారని, మహిళా అభ్యర్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పుకు తాము కట్టుబడి ఉన్నామని, పోటీకి అవకాశం కల్పిస్తే మళ్లీ బరిలో నిలుస్తామని స్పష్టం చేశారు. వైసీపీ అభ్యర్థులకు, కార్యకర్తలకు తాము అండగా ఉంటామని పేర్కొంటూ, తన నామినేషన్ ఉపసంహరణపై తప్పుడు ప్రచారం మానుకోవాలని టీడీపీ నేతలకు సూచించారు.

ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

యాడికి అక్టోబర్ 21 (సీమ వార్త) ఈనెల 23వ తేదీన శుక్రవారం మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ సమీపంలో గల అమీనా కంటి ఆసుపత్రిలో నంద్యాల జిల్లా శాంతిరాం మెడికల్ కాలేజీ జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సయ్యద్ తెలిపారు. ఈ శిబిరంలో కంటి వైద్య పరీక్షలు పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ, ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, పాస్ ఫోటో కలర్ సైజు ఫోటోలు రెండు, కాంటాక్ట్ సెల్ ఫోన్ నెంబరు వెంట తెచ్చుకోవాలని సయ్యద్ ఫోన్ నెంబర్ 9030880167 కు సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

దసరా సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి విశేష పూజలు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 21, (సీమవార్త): దసరా పర్వదినం సందర్భంగా పట్టణంలోని అమ్మవారిశాలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, నంద్యాల రాఘవరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, టీడీపీ కడప పార్లమెంట్ కార్యదర్శి తలారి పుల్లయ్య, పొలిమేర నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గా అమ్మవారి నిమజ్జనోత్సవం.

కాలభైరవస్వామి ఆలయంలో ముగిసిన శరన్నవరాత్రి వేడుకలు.

సంగమేశ్వరం నదిలో శాస్త్రోక్తంగా నిమజ్జనం.



ధర్మవరం అక్టోబర్ 21 సీమ వార్త: ధర్మవరం పట్టణంలో దేవి శరన్నవరాత్రుల వేడుకలు బుధవారం దుర్గా అమ్మవారి విగ్రహ నిమజ్జనంతో అత్యంత వైభవంగా ముగిశాయి. స్థానిక స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో గత తొమ్మిది రోజులుగా జరిగిన దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు భక్తుల నుంచి విశేష పూజలందుకున్నారు. ఆలయ అర్చకులు ధనుంజయ ఆచారి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారిని నిత్యం ప్రత్యేక అలంకారాలతో కొలువు దీర్చారు. ఇందులో భాగంగా నిర్వహించిన 'ధనలక్ష్మి అలంకారం' భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రతిరోజూ ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం అమ్మవారి విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 9 రోజుల పాటు ఆలయంలో పూజలందుకున్న అమ్మవారిని పుర వీధుల మీదుగా ఊరేగింపుగా తరలించారు. అనంతరం సంగమేశ్వరం నది వద్దకు చేరుకుని, అక్కడ అమ్మవారికి ప్రత్యేక హారతులు, పూజలు సమర్పించి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తులు తమ కుటుంబాలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ నిమజ్జన మహోత్సవంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

కూటమి జెండా ఎగరేద్దాం.. స్థానిక పోరులో మనదే విజయం

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర అక్టోబర్ 21 సీమ వార్త పట్టణములోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం రొల్ల మండల ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులు మరియు కూటమి నాయకుల ప్రత్యేక సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా విచ్చేసి దిశానిర్దేశం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించుకోవడమే ధ్యేయంగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, కన్వీనర్ ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వీఎం పాండురంగప్ప, జడ్పిటిసి ఆశావాహులు బాలరాజు, జగన్నాథ్, కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రగౌడ్, బ్యాడిగిరా మూర్తి, రొల్ల మండల కూటమి కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయంవంతం చేశారు.

24 ఎంపీటీసీ స్థానాలకు తొలిరోజు నిల్ నామినేషన్లు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 21, (సీమవార్త): ప్రొద్దుటూరు మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. మండల పరిషత్ కార్యాలయంలో 24 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల అధికారులు నామినేషన్లు స్వీకరిస్తుండగా, తొలిరోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా వైసీపీ, టీడీపీలకు చెందిన పలువురు ముఖ్య నాయకులను గృహనిర్బంధం చేశారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ అభ్యర్థులెవరూ ముందుకు రాకపోవడంతో మండలంలో ఎన్నికల రాజకీయం ఆసక్తికరంగా మారింది.

ఇసుకను అరికట్టడమే లక్ష్యంగా తాసీల్దార్....

ఎంతటి వారైనా అక్రమ ఇసుక రవాణా దారులపై క్రిమినల్ కేసులు...

దొరికిన ట్రాక్టర్లు ను కోర్టుకు పెడతా.... తాసీల్దార్...



రొద్దం అక్టోబర్ 21(సీమవార్త)మండల ములోని పెన్నా నదిలో నుండి అక్రమ ఇసుకను అరికట్టే లక్ష్యంగా పెట్టుకొన్నామని మండల తహసీల్దార్ ఉదయ్ శంకర్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మండలం లోని దందేపల్లి దగ్గర వీ ఆర్ ఓ రామ్మోహన్, మరియు వీ ఆర్ ఏ లు తో దాడులు నిర్వహించారు. అందులో భాగంగా ఏడు ట్రాక్టర్ల ను పట్టుకొన్నారు. అలాగే దాడులు చేయబోతుండగా ట్రాక్టర్ల డ్రైవర్లు పరారీ కావడముతో ఆ ట్రాక్టర్లు కు చక్రాల్లో గాలిని పీకేంచారు. అందులో ఒక ట్రాక్టర్ ని పట్టుకొని మండల పోలీస్ స్టేషన్ కు తరిలించారు. అదేవిధంగా దొరికిన ట్రాక్టర్ డ్రైవరర్ తో అక్కడ ఉన్న డ్రైవర్లు తో తీసుకురావాలని ఆదేశించారు. వారు వస్తే నీకు కేసు మినహా ఇస్తానని తెలిపినట్లు వీ ఆర్ ఓ తెలిపారు. ఈ కార్యక్రమం లో వీ ఆర్ ఏ లు, రెవిన్యూ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ నామినేషన్ల వేళ వైసీపీ అభ్యర్థుల అరెస్టులు, గృహనిర్బంధం

ప్రొద్దుటూరు, అక్టోబర్ 21, (సీమవార్త): ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి చెందిన ఎంపీటీసీ అభ్యర్థులు, సభ్యులపై పోలీసులు చర్యలు తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రొద్దుటూరు మండలం కల్లూరు గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థి కల్లూరు నాగేంద్ర రెడ్డిని పోలీసులు అరెస్టు చేయగా, సోములవారిపల్లె పంచాయతీ పరిధిలో వైఎస్సార్‌సీపీకి చెందిన ఐదుగురు ఎంపీటీసీ సభ్యులను వన్‌టౌన్ పోలీసులు గృహనిర్బంధంలో ఉంచినట్లు పేర్కొన్నాయి. ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఈ పరిణామాలు చోటుచేసుకోవడం స్థానికంగా చర్చకు దారితీసింది. కల్లూరు గ్రామంలో అభ్యర్థి అరెస్టు, సోములవారిపల్లెలో ఐదుగురు సభ్యుల గృహనిర్బంధానికి గల కారణాలపై పార్టీ వర్గాలు వివరాలు వెల్లడించాయి. ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థులు, పార్టీ నాయకులు పాల్గొనే విషయంలో ఇలాంటి చర్యలు ప్రభావం చూపుతాయా అన్న చర్చ కూడా మొదలైంది.

పులివెందుల బస్టాండు పరిశుభ్రతకు ప్రయాణికులు సహకరించాలి


-నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా తప్పదు

-ఏపీఎన్ఆర్టీసీ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కిషోర్



పులివెందుల అక్టోబర్ 21 (సీమ వార్త): ప్రయాణికులు బస్టాండు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని ఏపీఎన్ఆర్టీసీ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కిషోర్ కోరారు. బుధవారం ఆయన పులివెందుల ఆర్టీసీ బస్టాండు, డిపోలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండులోని సౌకర్యాలు, పరిశుభ్రత, పార్కింగ్ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పులివెందుల ఏపీఎన్ఆర్టీసీ బస్టాండు నిర్మాణం అద్భుతంగా ఉందని ప్రశంసించారు. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా బస్టాండు ఆకర్షణీయంగా ఉండటం సంతోషకరమన్నారు. బస్టాండు ప్రాంగణం పరిశుభ్రంగా ఉందని, ఇదే విధంగా పరిశుభ్రతను కొనసాగించేందుకు ప్రయాణికులు కూడా తమ వంతు బాధ్యతగా సహకరించాలని సూచించారు.బస్టాండు ఆవరణలో గుట్కా వంటి నిషేధిత పదార్థాలను వినియోగించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ప్రయాణికులు, వాహనదారులు పార్కింగ్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఇష్టానుసారంగా వాహనాలను నిలిపి ఇతరులకు ఇబ్బందులు కలిగించరాదన్నారు. బస్టాండు ప్రాంగణంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ప్రజా రవాణా కేంద్రాలను పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచడం ఆర్టీసీ సిబ్బందితో పాటు ప్రయాణికుల బాధ్యత కూడా అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఎం ప్రేమ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చారి పాల్గొన్నారు

వైకాపా జడ్పీటీసీ అభ్యర్థి గా సువర్ణ.



పెనుకొండ వైకాపా జడ్పీటీసీ అభ్యర్థి గా గొల్లపల్లికి చెందిన వైకాపా నాయకులు మాజీ సింగల్ విండో అధ్యక్షులు చల్లా సూర్య ప్రకాష్ రెడ్డి భార్య చల్లా సువర్ణను వైసీపీ జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్ ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాకు పెనుకొండ జడ్పీటీసి గా అవకాశం కల్పించి నందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు, సమన్వయ కర్త ఉషశ్రీ చరణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నేడు జిల్లా కేంద్రం పుట్టపర్తిలో నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు.

మా ప్రభుత్వం వస్తే కసి తీర్చుకుంటాం

వైసిపి అభ్యర్థుల హెచ్చరిక




పులివెందుల అక్టోబర్ 21, (సీమ వార్త): తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాము కూడా కసి తీర్చుకుంటామని వైసిపి ఎంపీటీసీ అభ్యర్థులు హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాగిమానుపల్లి, కణంపల్లి, అచ్చ వెల్లి, ఎర్రబెల్లి గ్రామాలకు సంబంధించిన ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి ఎన్నికల కార్యాలయం వద్దకు వెళ్లారు. ఇక్కడ వారి నామినేషన్ను పోలీసులు అడ్డుకున్న ఆ తర్వాత అనుమతించారు. అనంతరం నామినేషన్ పత్రాలను టిడిపి వర్గీయులు చింపివేశారని వైసీపీ అభ్యర్థులు వెల్లడించారు. ఈ సంఘటనను నిరసిస్తూ గాంధీ విగ్రహం వద్ద ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేషన్ వేయడం ప్రజాస్వామ్య హక్కు అన్నారు. టిడిపి నాయకులు నామినేషన్ పత్రాలను చింపివేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం రాగానే తాము కూడా కసి తీర్చుకుంటామని వారి హెచ్చరించారు.

అబ్బురపరిచిన మహిషాసుర మర్దిని కూచిపూడి నృత్య నాటకం.

వేదమాత గాయత్రీ దేవి ప్రాంగణంలో నాటక ప్రదర్శన.

శ్రీ లలిత నాట్య కళ నికేతన్ గురువులు బాబు బాలాజీ.



ధర్మవరం అక్టోబర్ 21 సీమ వార్త: విజయ దశమి పండుగ సందర్భంగా బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ వేదమాత గాయత్రి దేవి ఆలయంలో శ్రీ లలిత నాట్య కళా నికేతన్ గురువులు బాబు బాలాజీ వారి శిష్య బృందం 25 మంది నాట్య కళాకారులు నర్తించిన "మహిషాసుర మర్దిని"కూచిపూడి నృత్య రూపకం వీక్షకులను ఎంతగానో అలరించింది. భరత నాట్యం,కూచిపూడి ప్రదర్శనలను విద్యార్థులు చక్కగా ప్రదర్శించారని కార్యక్రమానికి విచ్చేసిన అమ్మవారి భక్తులు ప్రజలు కొనియాడారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీ పతి,జయసింహ గురువు బాబు బాలాజీని సన్మానించి, వారి శిష్యులకు జ్ఞాపికలు అంద చేశారు.

ఎన్నిక విధుల నుంచి అనారోగ్య ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి....

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, దివ్యాంగులు, బాలింతలపై ఎన్నికల విధుల భారం వద్దు...

ఎస్ టి యు.....





నంబులపూలకుంట: అక్టోబర్ 21 (సీమవార్త): స్థానిక సంస్థల ఎన్నికల విధుల నుండి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను, దివ్యాంగులను, వికలాంగులను,పాలిచ్చే తల్లులకు మినహాయింపు ఇవ్వాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామానుజులు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెలలో జరగనున్న మున్సిపల్/ కార్పొరేషన్ ఎన్నికల విధుల కోసం జిల్లా వ్యాప్తంగా చాలా మంది దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను, వికలాంగులను, చంటి పిల్లల తల్లులను, పదవీ విరమణ దగ్గరలో ఉన్న ఉపాధ్యాయులను నియమించారని తెలిపారు. ఎంతో మానసిక ఒత్తిడితో కూడుకున్న ఎన్నికల వీధుల్లో వికలాంగులను, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను, దివ్యాంగులను , వయసు మీరి పదవీ విరమణకు దగ్గరగా ఉన్న వారిని వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అంధులకు ఎన్నికల విధులనుండి మినహాయింపులు ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నా ఎన్నికల విధులు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల విధులు కేటాయించబడి తీవ్ర మానసిక ఆందోళనలో ఉన్న దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను, వికలాంగులను, చంటి పిల్లల తల్లులను, పదవీ విరమణ దగ్గరలో ఉన్న ఉపాధ్యాయుల నుండి వినతులు స్వీకరించేందుకు జిల్లా కేంద్రంగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వారి నుండి వినతులను స్వీకరించి వారిని ఎన్నికల విధులు నుండి మినహాయించాలని తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా వచ్చే నెలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వీరికి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలింగ్ విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు పోలింగ్ మరుసటి రోజు ఓ ఆర్ డి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

మడకశిర నగర పంచాయతీ ఎన్నికలు: కూటమి అభ్యర్థులకు బీఫారాల అందజేత

టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు , టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా పంపిణీ



మడకశిర అక్టోబర్ 21 సీమ వార్త నగర పంచాయతీ ఎన్నికల్లో కూటమి పార్టీ తరపున బరిలో నిలిచిన 23 మంది వార్డు కౌన్సిలర్ అభ్యర్థులకు అధికారికంగా పార్టీ బీఫారాలను బుధవారం అందజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ పాలకమండలి సభ్యులు, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సంయుక్తంగా అభ్యర్థులకు బీఫారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం కోసం అందరూ ఐక్యంగా సమన్వయంతో పనిచేయాలని నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి, ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, జనసేన తాలూకా ఎన్నికల పరిశీలకులు రంగస్వామి, శివ యాదవ్, శివాజీ, కార్పొరేషన్ చైర్మన్లు, అలాగే కూటమి భాగస్వామ్య పార్టీలైన జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో ఫ్యాక్షన్ రాజకీయాలను ప్రోత్సహించొద్దు

రాచమల్లు వ్యాఖ్యలపై ముక్తియార్ ఆగ్రహం.. ఎస్పీకి ఫిర్యాదు చేస్తాం



ప్రొద్దుటూరు, అక్టోబర్ 21, (సీమవార్త): ప్రశాంతంగా ఉన్న ప్రొద్దుటూరు పట్టణంలో రాజకీయ ప్రయోజనాల కోసం ఫ్యాక్షన్ వాతావరణాన్ని సృష్టించే ప్రయత్నాలు చేయవద్దని వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిని షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముక్తియార్ హెచ్చరించారు. రాచమల్లు వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందిస్తూ, ఎన్నికల అధికారులు, సిబ్బంది, కలెక్టర్‌పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 2021లో జరిగిన ఎన్నికల్లో 32 స్థానాలకు ఎన్నికలు నిర్వహించి, మిగిలిన స్థానాలను ఏకగ్రీవం చేయలేదా అని ముక్తియార్ ప్రశ్నించారు. గతంలో తనను అరెస్టు చేయించి పోలీసుల బందోబస్తు మధ్య ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని రాచమల్లు గుర్తుంచుకోవాలన్నారు. 2019--2024 మధ్య వైసీపీ ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలు జరగలేదా అని ప్రశ్నిస్తూ, ఇతరులపై ఆరోపణలు చేసే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రొద్దుటూరు, పులివెందులలో డబ్బుల పంపిణీపై రాచమల్లు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాచమల్లు, ఆయన బావమరిది రెచ్చగొట్టే వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని ముక్తియార్ హితవు పలికారు. ఎన్నికల సమయంలో నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల్లో ఉద్రిక్తతలు పెంచే వ్యాఖ్యలు చేయవద్దని సూచించారు. ప్రొద్దుటూరులో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఖలీల్, షేర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో హోరెత్తిన టీడీపీ ఎన్నికల శంఖారావం.

ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న తుగుట్ల మధుసూదన్ రెడ్డి.



పులివెందుల, అక్టోబర్ 21(సీమ వార్త)ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల వేళ పులివెందులలో రాజకీయ వేడి రాజుకుంది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ (టీడీపీ) పట్టణంలో జోరు పెంచింది. బుధవారం టీడీపీ సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తుగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.స్థానిక గుంతబజార్ శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, వార్డు అభ్యర్థులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వీధివీధినా ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ఒకప్పుడు వైఎస్సార్సీపీకి కంచుకోటగా ఉన్న పులివెందులలో ఈసారి రాజకీయ సమీకరణాలు మారాయని, కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా రంజక పాలన పట్ల ప్రజలు సుముఖంగా ఉన్నారని తెలిపారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో పులివెందులపై కూటమి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ ప్రచారంలో పార్టీ ముఖ్య నాయకులు తూగుట్ల సాయి సంధ్యారెడ్డి, కరుణ దేవి, వల్లెపు కవిత, సుజాత, షాహీదా, అక్రమ్,కిశోర్,ఫయాజ్, శ్యామ్, శివ, మల్లికార్జున, సూర్యనారాయణ, చిన్నా, గణేష్‌లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు. "బాబు శంఖారావం" నినాదాలతో పులివెందుల వీధులు మార్మోగాయి.

కళ్యాణదుర్గం అభివృద్ధికి టీడీపీని ఆదరించండి

--ఎమ్మెల్యే సురేంద్రబాబు నాయకత్వంలో పట్టణానికి కొత్త రూపు --- చైర్‌పర్సన్ అభ్యర్థి బుట్టా లక్ష్మీ తిమ్మరాజు



కళ్యాణదుర్గం, అక్టోబర్ 21, సీమవార్త:కళ్యాణదుర్గం మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని టీడీపీ చైర్‌పర్సన్ అభ్యర్థి బుట్టా లక్ష్మీ తిమ్మరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నాయకత్వంలో పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. పట్టణంలోని పెన్షన్ భవన్‌లో బుధవారం పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు మల్లికార్జున అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో అశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోని కళ్యాణదుర్గం పట్టణం, ప్రస్తుత ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. రూ.179 కోట్లతో ఇంటింటికీ కుళాయి పథకం పనులు చేపట్టడం, రహదారుల అభివృద్ధి, రోడ్డు డివైడర్ల మధ్య మొక్కల పెంపకం, విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి కార్యక్రమాలతో పట్టణానికి కొత్త కళ వస్తోందని పేర్కొన్నారు. టీడీపీ పాలకవర్గానికి అవకాశం కల్పిస్తే ప్రజల అవసరాలకు ప్రాధాన్యమిస్తూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. సమావేశంలో పాల్గొన్న పెన్షనర్ల సంఘం కార్యదర్శి తిప్పేస్వామి, చేనేత ఐక్యవేదిక అధ్యక్షుడు, జర్నలిస్టు లింగప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై నిబద్ధతతో పనిచేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు నాయకత్వంలో పట్టణం మరింత ప్రగతి సాధిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో టీడీపీ పాలకవర్గం ఏర్పడితే కళ్యాణదుర్గం రూపురేఖలు మరింత మారుతాయని అన్నారు. పెన్షన్ భవన్ పై అంతస్తు నిర్మాణానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు చొరవ తీసుకున్నారని పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు మల్లికార్జున తెలిపారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కాబోయే చైర్‌పర్సన్ బుట్టా లక్ష్మీ తిమ్మరాజు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పెన్షనర్లు, పట్టణంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఎంపీ అవినాష్ రెడ్డి ని అరెస్టు చేయాలి

బీటెక్ రవి డిమాండ్



పులివెందుల అక్టోబర్ 21 (సీమ వార్త): కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి డిమాండ్ చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులివెందులలో లారీలు దగ్ధమైన ఘటనపై టీడీపీ నేత బీటెక్ రవి స్పందిస్తూ, పాడుబడిన డొక్కు లారీలను ఇన్సూరెన్స్ డబ్బుల కోసం, సానుభూతి పొంది తమపై బురద చల్లేందుకే వైసీపీ వారే స్వయంగా తగలబెట్టి ఉంటారని ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులు పూర్తి విచారణ జరిపి, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిజమైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. పులివెందులలో జరిగిన ఫైరింగ్ మరియు కడపలో జరిగిన రాళ్ల దాడికి అవినాష్ రెడ్డే కారణమని, ఆయన ఎక్కడ అడుగు పెడితే అక్కడ వినాశనమేనని విమర్శించారు. ఇటీవల జరిగిన అల్లర్లు ఫైరింగ్ కేసుల్లో అవినాష్ రెడ్డి స్వయంగా నాయకత్వం వహించి ముద్దాయిగా ఉన్నారని, కాబట్టి ఆయనను వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను కోరారు.

భవిష్యత్తు కోసం హరిత ఇంధన మంత్రం..

- నేడు ప్రపంచ ఇంధన దినోత్సవం

మిట్ట మహేష్ పులివెందుల



పులివెందుల అక్టోబర్ 21 (సీమ వార్త):?నేటి ఆధునిక ప్రపంచంలో మానవ జీవన విధానం పూర్తిగా ఇంధనంపై ఆధారపడి నడుస్తోంది. ఉదయం లేచిన మొదలు రాత్రి నిద్రపోయే వరకు కరెంట్, రవాణా, వంట, పరిశ్రమలు ఇలా ప్రతిదానికీ శక్తి (ఇంధనం) అత్యంత కీలకం. అయితే, ఈ ఇంధన వనరుల వినియోగం పెరుగుతున్న కొద్దీ పర్యావరణంపై పడుతున్న దుష్ప్రభావాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రపంచ ఇంధన దినోత్సవం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఎప్పుడు జరుపుకుంటారు ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 22 వ తేదీన ప్రపంచ ఇంధన దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇంధన వనరుల యొక్క ప్రాముఖ్యతను, వాటిని బాధ్యతాయుతంగా ఉపయోగించాల్సిన అవవిధాన్ని గుర్తుచేయడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. సహజ వనరుల పరిరక్షణ, పునరుత్పాదక ఇంధన వనరుల వైపు అడుగులు వేయడం గురించి ఈ రోజున విస్తృతంగా చర్చిస్తారు.ప్రస్తుత సవాళ్లు: ?ప్రస్తుతం మనం వాడుతున్న బొగ్గు, పెట్రోలియం, సహజ వాయువు వంటి శిలాజ ఇంధనాలు పరిమితంగానే ఉన్నాయి. వీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల: ?కాలుష్యం పెరుగుదల: గ్రీన్‌హౌస్ వాయువులు విడుదలయి భూగోళం వేడెక్కుతోంది వనరుల అదృశ్యం: భవిష్యత్ తరాలకు ఈ ఇంధనాలు మిగిలే అవకాశం తక్కువగా ఉంది. ?వాతావరణ మార్పులు: రుతుపవనాలు మారిపోవడం, కరువు కాటకాలు, వరదలు వంటి విపత్తులు ఎక్కువవుతున్నాయి. పరిష్కారం: పునరుత్పాదక ఇంధన వనరులు?ఈ సమస్యలన్నింటికీ ఏకైక పరిష్కారం హరిత ఇంధనం లేదా పునరుత్పాదక ఇంధన వనరులు. వీటిలో ముఖ్యమైనవి: ?సూర్యరశ్మి:సౌర విద్యుత్ ద్వారా ఇళ్లు, పరిశ్రమలకు కావాల్సిన శక్తిని పొందవచ్చు. పవన విద్యుత్ కేంద్రాల ద్వారా కాలుష్యం లేని శక్తిని ఉత్పత్తి చేయవచ్చు. ?జల విద్యుత్ నీటి ప్రవాహం ద్వారా ఇంధనాన్ని తయారు చేయడం.?జీవ ఇంధనాలు వ్యర్థాల నుండి శక్తిని సృష్టించడం. మన బాధ్యత ఏమిటి? ?ఒక వ్యక్తిగా, పౌరుడిగా మనం కూడా శక్తి పొదుపులో భాగస్వాములు కావాలి, ?అనవసరంగా వెలిగే లైట్లు, ఫ్యాన్లు, ఏసీలను ఆపివేయాలి. ?వీలైనంత వరకు ప్రజా రవాణా లేదా కార్‌పూలింగ్ ఉపయోగించాలి. ?ఎల్ఈడీ బల్బులు వంటి విద్యుత్ ఆదా చేసే పరికరాలను వాడాలి. ?సోరార్ ప్యానెల్స్ వంటి ప్రత్యామ్నాయ శక్తి వనరులను ఇళ్లపై ఏర్పాటు చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఇంధన ఆదా: భవిష్యత్తుకు బాట" అన్న నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి. మనం నేడు చేసే ఇంధన పొదుపు, రేపటి తరాల భద్రతకు పునాది అవుతుంది. ఈ ప్రపంచ ఇంధన దినోత్సవం సందర్భంగా పర్యావరణాన్ని కాపాడుకుంటూ, స్వచ్ఛమైన ఇంధనాన్ని ఉపయోగించుకుంటామని ప్రతిజ్ఞ చేద్దాం!

సజావుగా జరిగిన ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియ.

ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ లక్ష్మ ణ్ నాయక్.



ధర్మవరం అక్టోబర్ 21 సీమ వార్త; ధర్మవరం మండలంలోని గ్రామ పంచాయితీలలో గల ఎంపీటీసీ ఎన్నికల పోటీలకు మొదటి రోజున ఎంపీడీవో కార్యాలయంలో 21 నామినేషన్లు రావడం జరిగిందని రిటర్నింగ్ ఆఫీసర్ లక్ష్మానాయక్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, ఎంపీడీవో వెంకటేశు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వచ్చిన నామినేషన్ల వివరాలను తెలుపుతూ జనసేన పార్టీ 01, తెలుగుదేశం పార్టీ 01, వైయస్సార్ పార్టీ 19 రావడం జరిగిందన్నారు. నామినేషన్లు స్వీకరించుటకు అక్టోబర్ 23వ తేదీ చివరి గడువు తేదీ అవుతుందని తెలిపారు. 24వ తేదీన పరిశీలన, 25వ తేదీన ఆపిల్స్, 26న అప్పించుకు పరిష్కారం, 27న నామినేషన్ల ఉపసంహరణ, 27న పోటీ చేయు అభ్యర్థుల తుది జాబితా ప్రకటించబడునని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో గట్టి పోలీసు బందోబస్తు కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఎంపీపీ అభ్యర్థి రేస్ లో...బుద్ధల గోపీనాథ్ రెడ్డి

చాకివేలు శ్రీనివాసులు





ఓబులదేవరచెరువు (అక్టోబర్20)సీమవార్త: ఓడిచెరువు మండలం ఎంపీపీ అభ్యర్థి రేసులో బుద్ధల గోపీనాథ్ రెడ్డి, చాకివేలు శ్రీనివాసులు ఉన్నట్లు తెలుస్తోంది. ఓడి చెరువు మండలం వేమారెడ్డిపల్లి చెందిన బుద్ధల గోపీనాథ్ రెడ్డి క్రియాశీలకంగా తెలుగుదేశం పార్టీలో వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం గోపీనాథ్ రెడ్డి సతీమణి ప్రవీణ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా పదవిలో ఉన్నారు. అంతేగాక తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి గోపీనాథ్ రెడ్డి తండ్రి పెద్ద శివారెడ్డి(లేట్) టీడీపీ పార్టీ కీలక నేత గా మండలంలో వ్యవహరించేవారు.మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అనుచరుడిగా పేరు గడించారు.ఓడి చెరువు మండలంలో ప్రముఖ నాయకుడుగా కొనసాగి టిడిపికి ఎనలేని సేవలు అందించారు. తదనంతరం ఆయన కుమారుడైన గోపీనాథ్ రెడ్డి ప్రస్తుతం పార్టీలో కొనసాగుతూ చురుగ్గా వ్యవహరిస్తున్నారు. అంతేగాక ప్రస్తుతం సీనియర్ రిపోర్టర్ గా కూడా కొనసాగుతున్నారు. అయితే ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓడి చెరువు మండలం నుంచి ఎంపీపీ స్థానాన్ని ఆశిస్తూ ప్రయత్నాలు చేస్తున్నారు.అలాగే మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి నమ్మకమైన వ్యక్తిగా ఉంటూ... తనదైన శైలిలో పార్టీ కార్యక్రమాల్లో వ్యవహరిస్తున్నారు. గతంలో గోపీనాథ్ రెడ్డి తండ్రి పార్టీకి చేసిన సేవలు,కార్యక్రమాలను గుర్తించి అలాగే నారా లోకేష్ చేపట్టిన మై టిడిపి లో కూడా యాక్టివ్ గా ఉన్నారు..... దీంతోపాటు మై టిడిపి యాప్ లో యాక్టివ్ గా ఉన్నవారికి పదవులు ఇస్తామని గతంలో నారా లోకేష్ చెప్పిన మాట ప్రకారం పదవులు దక్కే అవకాశం ఉందని అని పలువురు నాయకులు పేర్కొంటున్నారు... ఎంపిపి అభ్యర్థిగా పార్టీ తరపున పోటీ చేసేందుకు పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు ఎమ్మెల్యే సింధూర రెడ్డి ల ఆశీస్సులతో కష్టపడ్డ కార్యకర్తకు న్యాయం జరుగుతుందని పలువురు సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు.. లిచాకివేలు శ్రీనివాసులు తంగేడుకుంట గ్రామపంచాయతీ, మద్దకవారిపల్లి: ఎంపీపీ టికెట్ రేసులో మరో అభ్యర్థి చాకివేలు శ్రీనివాసులు ఉన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయన ఉన్నత విద్యను అభ్యసించారు.గత 15 ఏళ్ల నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. అప్పటినుంచి టిడిపిలో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని కీలక నేతగా పేరుగాంచారు.అలాగే అప్పటినుంచి జరిగిన స్థానిక సంస్థల, సార్వత్రిక ఎన్నికల్లో తనదైన మార్కును ప్రదర్శించి టిడిపి తరఫున పోటీ చేసిన అభ్యర్థుల గెలుపులో పాల్పంచుకున్నారు.2012లో సింగిల్ విండో డైరెక్టర్ గా పని చేశారు. అనంతరం 2021లో తంగేడుకుంట గ్రామపంచాయతీ కి టిడిపి తరఫున పోటీ చేసి అతి స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. అంతేగాక అప్పటినుంచి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని కీలక నేతగా ఎదిగారు. అంతేగాక పాఠశాల దశ నుంచి నిరుపేద విద్యార్థుకు ఆర్థిక సాయం అందిస్తూ వారి ఉన్నత చదువులకు సాయం చేస్తూ ఆదుకుంటున్నారు. ఎన్నో సమాజసేవ కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు చేదోడు వాదోడు ఆర్థిక సాయం అందిస్తుంటారు.అలాగే తంగేడుకుంట ప్రాంతంలో ఉన్న శోత్రీయం భూములపై ఎంతోమంది రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు పొందేందుకు దోహదపడ్డారు.ఇలా ప్రజలకు సేవలు చేస్తూ తెలుగుదేశం పార్టీలో ముఖ్య నేతగా ప్రస్తుతం కొనసాగుతున్నారు.శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి ప్రధాన నాయకులు,అధిష్టానం తాను పార్టీకి చేసిన సేవలు,పార్టీ బలోపేతానికి పడిన కష్టం గుర్తించి ప్రస్తుత జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి తరఫున అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని చాకివేలు శ్రీనివాసులు కోరారు.

దాఖలు.....

మండల అభివృద్ధి, విద్యా, వైద్య రంగాల మెరుగుదలే లక్ష్యం.....



నంబులపూలకుంట:అక్టోబర్ 21 (సీమవార్త): శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని కొత్తచెరువు జెడ్పీ కార్యాలయంలో ఎన్.పి. కుంట మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థిగా ముసలి రెడ్డి గారి అనురాధమ్మ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు మద్దతుగా నిలిచి నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. అనురాధమ్మ అభ్యర్థిత్వాన్ని ముసలి రెడ్డి గారి హరీష్ రెడ్డి, ముసలి రెడ్డి గారి మహిత బలపరిచారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం అనురాధమ్మ మాట్లాడుతూ ఎన్.పి. కుంట మండల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని వెల్లడించారు. విద్య, వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం... విద్య వైద్యం వంటి కనీస అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు అవసరం కోసం వెళ్లాల్సిన పరిస్థితులను తగ్గించేందుకు కృషి చేస్తామని అనురాధమ్మ తెలిపారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు మండలంలో అందుబాటులో ఉండేలా దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలా అభివృద్ధికి, ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ పి కుంట మండల ప్రజలు ఎస్ ఆర్ సి పి కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అనురాధమ్మకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె మద్దతుదారులు విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆదరణతో విజయం సాధిస్తే మండల అభివృద్ధికి మరింత బాధ్యతతో పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్ రెడ్డి, మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి,, పుల్లారెడ్డి,బయ్యా రెడ్డి, రాఘవరెడ్డి, భారతి రెడ్డి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో పెను మార్పులకు బీఎస్పీ నాంది.

అధికార పార్టీ బెదిరింపులకు భయపడము

సాకే వినయ్ కుమార్, రామ్ ప్రసాద్.

ఐదు ఎంపీటీసీ స్థానాల్లో నామినేషన్లు.



ధర్మవరం అక్టోబర్ 21 సీమ వార్త : ధర్మవరం నియోజకవర్గం లోని బత్తలపల్లి మండల రాజకీయాల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా కొత్త రాజకీయ పరిణామాలకు బీఎస్పీ తెరలేపుతుంది అని, ధర్మవరం నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జి, జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్, మాల్యావంతం అభ్యర్థి రామ్ ప్రసాద్ , రాజకీయ పట్టుదల స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా ఐదు ఎంపీటీసీ స్థానాల్లో బీఎస్పీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. బెదిరింపులకు భయపడని బహుజన నాయకత్వం నామినేషన్ల సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో బీజేపీ మండల కన్వీనర్ ఆకులేటి భాస్కర్, టీడీపీ నాయకులు సాకే వినయ్ కుమార్‌ను బెదిరించారని బీఎస్పీ నాయకులు ఆరోపించారు. అధికారుల, పోలీసుల సమక్షంలోనే ఇలాంటి బెదిరింపులు చోటుచేసుకోవడం ప్రజాస్వామ్యంలో సమంజసమేనా అని ప్రశ్నించారు. రాజకీయంగా పోటీ చేయడానికి ముందుకొచ్చిన బీఎస్పీపై కొందరు నాయకులు ఎందుకు అక్కసు ప్రదర్శిస్తున్నారని నిలదీశారు. మండల రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది అని, కష్టాలకు, ఒత్తిళ్లకు వెరవకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల బరిలో నిలిచిన సాకే వినయ్ కుమార్, రామ్ ప్రసాద్ వంటి నాయకుల పట్టుదల బీఎస్పీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఐదు ఎంపీటీసీ స్థానాల్లో అభ్యర్థులను నిలపడం ద్వారా బత్తలపల్లి మండలంలో బీఎస్పీ తన రాజకీయ ఉనికిని బలంగా చాటుకునే ప్రయత్నం చేస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా మండల రాజకీయాల్లో మార్పులకు ఈ పరిణామాలు దారితీస్తాయా అన్న ఆసక్తి స్థానికంగా నెలకొంది. బహుజనుల హక్కులు, సామాజిక న్యాయం, గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని బీఎస్పీ నాయకులు తెలిపారు. బెదిరింపులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

జనసేన కౌన్సిలర్ అభ్యర్థులుకు బి ఫారం అందజేసిన చిలకం మధుసూదన్ రెడ్డి.







ధర్మవరం అక్టోబర్ 21 సీమ వార్త: ధర్మవరం పట్టణంలోని మున్సిపాలిటీలో గల 48 వార్డుల గాను 10 మంది జనసేన అభ్యర్థులకు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తన కార్యాలయంలో బి. ఫారాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, బి-ఫారాలు అందుకున్న అభ్యర్థుల వివరాలు తెలుపుతూ 5 వ వార్డు రాళ్లపల్లి బాబు, 11వ వార్డు అడ్డగిరి శ్యామ్ కుమార్, 12వ వార్డు కొండ దుర్గమ్మ , 15వ వార్డు వెంగలశెట్టి విజయలక్ష్మి ,18వ వార్డు జుటూరు వెంకటేష్ ,25వ వార్డు లింగాల లక్ష్మీ సుధా ,33వ వార్డు సరితాల ఆశా భి , 34వ వార్డు కణం జయమ్మ ,39వ వార్డు కోటిరెడ్డి రాజారెడ్డి, 44 వ వార్డు బి. వెంకటరాముడు కలరని తెలిపారు. వీరంతా జనసేన తరపున కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేయనున్నారు అని తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ఎన్నికల్లో సమష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని కోరారు.

పోలీసుల వలయంలో ఎంపీడీఓ కార్యాలయం

-- 144 సెక్షన్, 30 యాక్ట్ అమలు





సోమందేపల్లి అక్టోబర్ 21 సీమ వార్త స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బుధవారం ప్రారంభం కావడంతో పోలీసుల వలయంలో ఎంపీడీఓ కార్యాలయం ఉంది. మండల వ్యాప్తంగా ఒక్క జడ్పీటీసీ, 14 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్స్ జరగనున్నాయి. ఇందులో భాగంగా తహసీల్దార్ మారుతి ప్రసాద్, ఎస్ ఐ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు చట్టాన్ని అతిక్రమించకూడదని, గుంపులుగా ఉండకూడదని తెలిపారు, శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎంపీడీఓ కార్యాలయం, వైస్సార్ సర్కిల్, ప్రభుత్వ పాఠశాల వద్ద మూడు అంచలా పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. -- వాహన రాకపోకలు దారి మళ్లింపు మండల కేంద్రంలోకి వాహనాలు రాకుండా హిందూపురం రోడ్డు బైపాస్ మీదుగా ఉదయం 8గం నుంచి సాయంత్రం 6 గం వరకు వాహనాలను దారి మళ్లించినట్లు ఎస్ ఐ సుధాకర్ యాదవ్ తెలిపారు.

అక్టోబర్ 26 నుండి 28 వరకు మద్యం దుకాణాలు మూసివేయాలి.

ధర్మవరం ఎక్సైజ్ సీఐ చంద్రమణి.



ధర్మవరం అక్టోబర్ 21 సీమ వార్త; జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికలు జరిగే సంబంధిత పోలింగ్ ప్రాంతాల పరిధిలో మద్యం దుకాణాలను అక్టోబర్ 26 నుండి 28వ తేదీ వరకు తప్పనిసరిగా మూసివేయాలని ఎక్సైజ్ సీఐ చంద్రమణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 28వ తేదీ పట్టణం పోలింగ్ తేదీ సమయానికి ముందు 48 గంటలు పాటు అక్టోబర్ 26వ తేదీ నుండి సంబంధిత పోలింగ్ ప్రాంతాలలో మద్యం దుకాణాలు తప్పనిసరిగా మూసివేయాలని తెలిపారు. అదేవిధంగా అక్టోబర్ 30వ తేదీన ఓట్ల లెక్కింపు జరిగే రోజున కూడా మద్యం దుకాణాలు తప్పనిసరిగా మూసివేయాలని తెలిపారు. ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. కావున మద్యం దుకాణాల నిర్వాహకులు ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించి, ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా సహకరించాలని తెలిపారు. అట్లు లేనియెడల కఠిన చర్యలు తీసుకోబడునని వారు హెచ్చరించారు.

జడ్పీటీసీ అభ్యర్థి గా యశోద కేశవయ్య.



పెనుకొండ అక్టోబర్ 21 సీమవార్త. పెనుకొండ జడ్పీటీసీ అభ్యర్థి గా యశోద కేశవయ్య ను పార్టీ ఖరారు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను జడ్పీటీసీ గా టీడీపీ తరుపున ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి సవితమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నేడు టిడిపి శ్రేణులు తో కలసి జిల్లా కేంద్రం పుట్టపర్తి లో పెద్ద ఎత్తున నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు.

14 ఎంపీటీసీ లను వైసీపీ గెలుస్తుంది

మాజీ జడ్పీటీసీ డీసీ అశోక్



సోమందేపల్లి అక్టోబర్ 21 సీమ వార్త మండల వ్యాప్తంగా జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ ఎంపీటీసీ, అభ్యర్థులు విజయధంకా మోగిస్తారని మాజీ జడ్పీటీసీ డీసీ అశోక్ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమందేపల్లి 1 వ ఎంపీటీసీలో డీసీ రోజా నామినేషన్ వేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని ఎంపీటీసీ స్థానాలను జడ్పీటీసీ ని గెలిచి మాజీ సీఎం జగన్, మాజీ మంత్రి ఉషశ్రీ నమ్మకాన్ని నిలబెడతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ మారుతి పాల్గొన్నారు.

జనసేనలోకి గుండుమల శారదమ్మ.. మడకశిర చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఏకగ్రీవ ఎంపిక!

జనసేన కండువా కప్పుకున్న గుండుమల శారదమ్మ, గుండుమల రాధాకృష్ణ.. అనుచరులతో కలిసి పార్టీలో చేరిక





మడకశిర అక్టోబర్ 21 సీమ వార్ పట్టణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. గుండుమల శారదమ్మ జనసేన పార్టీలో చేరగా, మడకశిర నగర పంచాయతీ చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఆమెను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కోఆర్డినేటర్ నవీన్ నిశ్చల్, జిల్లా అధ్యక్షుడు చిలకం మధుసూదన్ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త ఆకుల ఉమేష్ తదితరుల సమక్షంలో గుండుమల శారదమ్మ, గుండుమల రాధాకృష్ణ బుధవారం జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. వీరితో పాటు వారి అనుచరులు వందలాది మంది జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఎన్నికల పరిశీలకులు రంగస్వామి, శివాజీ, యశ్వంత్, పవన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు నూతనంగా చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గుండుమల శారదమ్మను మడకశిర నగర పంచాయతీ చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో స్థానిక రాజకీయాల్లో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ చేరికలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

బోనీ కొట్టిన తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి



మడకశిర అక్టోబర్ 21 సీమ వార్త స్థానిక సంస్థల నగర పంచాయతీ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా బుధవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పట్టణ పరిధిలోని ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బీరప్ప ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ధ్రువీకరించారు. ఏడవ వార్డులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బీరప్ప నామినేషన్ వేయడం జరిగిందని, అదే వార్డులో నామినేషన్ వేసిన అభ్యర్థి ఉపసంహన చేయడంతో ఆ వార్డును ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆశీస్సులతో బీరప్ప ఏకగ్రీవంగా ఎంపిక కావడం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.

సీనియర్ వైకాపా నాయకుల విస్తృత పర్యటన



అమరాపురం అక్టోబర్ 21 సీమవార్త అమరాపురం మండలం అలదపల్లి,శివరం, హేమావతి,నిద్రగట్ట గ్రామ పంచాయతిలో రాష్ట్ర వైస్సార్సీపీ సంయుక్త కార్యదర్శి వాగేష్, జడ్పీటీసీ అభ్యర్థి హలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాలను గెలిపించాలని స్థానిక వైకాపా నాయకులను కోరారు. ముఖ్యంగా సీనియర్ వైకాపా నాయకులు వాగేష్ మరియు హలుకూరు కాంతరాజుల మధ్య విభేదాలు ఉన్నట్లు గతంలో జరిగిన అనేక పార్టీ సమావేశాలకు వాగేష్ దూరంగా ఉండటంతో కొంతవరకు ప్రజల్లో ఇరువురి మధ్య దూరం పెరిగిందనే భావన ఉండేది. ఉన్నట్లుండి ఇరువురు నాయకులు తమ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా పర్యటించడం పట్ల వైకాపా పార్టీలో జోష్ మొదలైందని చెప్పవచ్చు

కూటమి ఎంపీటీసీ స్థానాలను గెలుపొందుతాం

5 వ ఎంపీటీసీ అభ్యర్థి నీరుగంటి చంద్ర



సోమందేపల్లి అక్టోబర్ 21 సీమ వార్త మండల కేంద్రంలోని 5 వ ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నీరుగంటి చంద్రశేఖర్ బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఉన్న 14 ఎంపీటీసీ స్థానాలను అత్యధిక మెజార్టీతో గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, నాయకులు హరికృష్ణ, కిష్టప్ప, చంద్ర పాల్గొన్నారు.

హేమావతిలో వైకాపా నుండి టిడిపిలో చేరిక



అమరాపురం అక్టోబర్ 21 సీమవార్త మండల పరిధిలోని హేమావతి గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి స్థానికంగా గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ విధానాలపై అసంతృప్తితో ఉన్న మాజీ వాలంటీర్ సన్నప్ప, రుద్రేష్, రంగస్వామి తన కుటుంబ సభ్యులతో కలిసి తెలుగుదేశం పార్టీ లో చేరారు. అమరాపురం టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, సీనియర్ టిడిపి నాయకులు విశ్వేశ్వర్ర మాజీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, మద్దనకుంట రఘు తదితరుల ఆధ్వర్యంలో హేమావతి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు సన్నప్ప, రుద్రేశ్, రంగస్వామి కుటుంబ సభ్యులను పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూవైకాపా విధానాలు నచ్చక నాయకులు నవ్యాంధ్ర నిర్మాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంపై నమ్మకంతోనే ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టిడిపిలోకి వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు తిప్పజ్జ, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్ మాజీ ఎంపీటీసీ శివకుమార్, రామచంద్రప్ప, మహాలింగప్ప, నిరంజన్ చెన్నప్ప, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, చెరువు సంఘం అధ్యక్షులు గురు వలస తిప్పేస్వామి, కెంకెర శివన్న, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కమలం గుర్తు కు ఓటు వేయండి.



పెనుకొండ అక్టోబర్ 21సీమవార్త. మున్సిపాలిటీ పరిధిలోని 5 వవార్డు లో కూటమి బీజేపీ తరుపున పోటీ చేస్తున్న విజయలక్ష్మి కమలం గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5 వ వార్డు లో తమను గెలిపిస్తే మంత్రి సవిత సహకారం తో వార్డు లో అభివృద్ధి చేసి చూపిస్తా నన్నారు. కార్యక్రమం లో భర్త మూర్తి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన దసరా వేడుకలు



టి సుండుపల్లి అక్టోబర్ 21సీమ వార్త మండల వ్యాప్తంగా దసరా ఉత్సవాలు బుధవారం మధ్యాహ్నం తో ఘనంగా ముగిసాయి మండల కేంద్రంలోని వైశ్య బజార్లో వలసి ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు అందులో భాగంగానే ప్రతిరోజు వివిధ అలంకారాలతో అమ్మవారిని అలంకరణ చేసి ప్రతిరోజు పూజలు నిర్వహించారు మంగళవారం రాత్రి వాసవి మాత అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన హంస ప్రభా వాహనంపై పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు బుధవారం ఉదయం వసంతాల కార్యక్రమం చేపట్టి అమ్మవారిని ప్రత్యేక పల్లకిలో ఊరేగింపు నిర్వహించి పవళింపు సేవ కార్యక్రమం చేపట్టారు అలాగే మాచిరెడ్డి గారిపల్లి గ్రామంలోని నల్లగుట్ట పల్లి లో వెలసి ఉన్న దుర్గాదేవి ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించి మొక్కుబడుల్లో భాగంగా మాలాధారణ చేపట్టిన భక్తులు మాల విసర్జన చేపట్టి బోనాల కార్యక్రమం చేపట్టారు అలాగే పలు ఆలయాల్లో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు

సుండుపల్లె ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు 16 నామినేషన్లు



టి. సుండుపల్లె అక్టోబర్ 21సీమ వార్త మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కూటమి అభ్యర్థులు మొత్తం 16 నామినేషన్లు దాఖలు చేశారు. వీటిలో తెలుగుదేశం పార్టీ తరపున 15 మంది, జనసేన పార్టీ తరపున ఒకరు నామినేషన్లు సమర్పించారు. వైఎస్సార్‌సీపీ తరపున ఇప్పటివరకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. నామినేషన్ల దాఖలుకు మరో రెండు రోజుల గడువు ఉండటంతో చివరి రోజుల్లో మరిన్ని నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా సుండుపల్లి ఎస్సై అమర్‌నాథ్ రెడ్డి పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యంపిపి అభ్యర్థి గా కంబాల పల్లి మంజు ఖరారు....



రొద్దం అక్టోబర్ 21(సీమ వార్త) రొద్దం మండల యంపిపి అభ్యర్తులు గా కంబాల పల్లి మంజునాథ్ ను, మరియు కోగిర టైలర్ ఆంజనేయులు టీ డీపీ అధిష్టానం ఖరారు చేసినట్లు మంజూనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన తరువాత గెలుపే లక్ష్యంగా పార్టీ కోసం కష్టపడతామని ఆయన తెలిపారు.

10 వార్డులకు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేత.

బీ-ఫారాలు అందించిన జిల్లా అధ్యక్షుడు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ బాబు.



ధర్మవరం అక్టోబరు 21 సీమ వార్త : ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమిలో భాగంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తరపున పది వార్డుల్లో కౌన్సిలర్ స్థానాలకు పోటీ చేస్తున్న పది మంది అభ్యర్థులకు బుధవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో బీ-ఫారాలు అందజేశారు. బీజేపీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు జి.ఎం. శేఖర్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ బాబు అభ్యర్థులకు బీ-ఫారాలను అందించారు. ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున 1, 6, 9, 11, 16, 19, 21, 35, 43, 46 వార్డుల్లో పది మంది అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు పార్టీ అధికారిక అభ్యర్థులుగా తమ నామినేషన్ల ప్రక్రియను కొనసాగించేందుకు బీ-ఫారాలు కీలకమైనవని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేసి, ప్రజల మద్దతుతో విజయం సాధించే దిశగా అభ్యర్థులు కృషి చేయాలని సూచించారు. ధర్మవరం మున్సిపాలిటీలో ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయంతో ఎన్నికల్లో ముందుకు సాగుతున్నాయి. కూటమి నాయకులు, కార్యకర్తలు పరస్పర సహకారంతో పనిచేస్తూ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ధర్మవరం పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని పొందేందుకు కూటమి అభ్యర్థులు కృషి చేయాలని నాయకులు సూచించారు. అనంతరం బీ-ఫారాలు అందుకున్న అభ్యర్థులు వాటిని ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ కి సమర్పించారు.

మొదటి రోజున 8 నామినేషన్లు దాఖలు....



నంబులపూలకుంట: అక్టోబర్ 21 (సిమవార్త): నంబులపూలకుంట మండలంజడ్పిటిసి ,ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్లో ఎన్నికల అధికారులు బుధవారంనంబుల పూలకుంట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. మండలానికి సంబంధించి 9 ఎంపీటీసీ స్థానాలఎన్నికకు మొదటి రోజునఎనిమిది మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు వెంకటస్వామి నాయక్, పార్థసారథి, మాధవరెడ్డి తెలిపారు, ఈ ఎన్నికల్లో నామినేషన్లు దాఖలు వేసేందుకు వచ్చే అభ్యర్థి తగిన ఆధారాలు అందజేశారు. ఈ నా మనిషిని ప్రక్రియలో ఎంపీటీసీగా పోటీ చేసే అభ్యర్థులు మాత్రమే నామినేషన్ దాఖలు చేసేందుకు ఎస్సై కృష్ణమూర్తి అనుమతించారు. దీంతో మొదటి రోజున ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

శ్రీ సత్యసాయి జిల్లాలో జోరందుకున్న స్థానిక ఎన్నికల ప్రక్రియ

జిల్లా పరిషత్ కార్యాలయంలో పోటాపోటీగా జడ్పీటీసీ నామినేషన్లు

ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య హోరాహోరీగా దరఖాస్తులు

తొలిరోజు నామినేషన్లతో జిల్లా పరిషత్ కార్యాలయం సందడి



పుట్టపర్తి, అక్టోబర్ 21 (సీమవార్త బ్యూరో) : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, జడ్పీ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. బుధవారం కొత్తచెరువులో ఉన్న జిల్లా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ మొదలైంది. మొదటి రోజే పలు మండలాల నుంచి ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేయడంతో కార్యాలయం ప్రాంగణం కార్యకర్తలతో కోలాహలంగా మారింది. తొలి రోజు మొత్తం 19 నామినేషన్లు వేయగా, జడ్పీ చైర్మన్ పదవికి 1 నామినేషన్, పలు మండలాల జడ్పీటీసి స్థానాలకు 18 నామినేషన్లు దాఖలయ్యాయి. ధర్మవరం మండలం జడ్పీటీసీ స్థానానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అప్పిరెడ్డి గారి అరుణమ్మ, అప్పిరెడ్డి గారి స్వర్ణలత నామినేషన్ పత్రాలు సమర్పించారు. కదిరి రూరల్ మండలం జడ్పీటీసీ స్థానానికి వైసీపీ నేత వజ్ర భాస్కర్ రెడ్డి సతీమణి కె.రోహిణి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే గాండ్లపెంట మండల వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థిగా వజ్ర భాస్కర్ రెడ్డి తరఫున వారి కుటుంబ సభ్యులు నామినేషన్ వేశారు. తనకల్లు మండల జడ్పీటీసీ అభ్యర్థిగా వైసీపీ తరఫున రమేష్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. వీటితోపాటు తెలుగుదేశం పార్టీ తరఫున ఒకే ఒక్క నామినేషన్ దాఖలు అయింది. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఇలాఖాలోని సోమందేపల్లి మండలం జెడ్పీటీసీ అభ్యర్థిగా టీడీపీ సీనియర్ నాయకులు కురుబ సిద్ధలింగప్ప సతీమణి కె.జయంతి నామినేషన్ దాఖలు చేశారు. తాడిమర్రి మండలం జడ్పీటీసీ స్థానానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అగిలి శంకర్ రెడ్డి, బిజెపి తరఫున గంగులకుంట గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరఫున బ్యాల్ల పెద్ద కాటమయ్య నామినేషన్ దాఖలు చేశారు. నంబులపూలకుంట మండలం జడ్పీటీసీ అభ్యర్థిగా వైసీపీ కి చెందిన ఎం. అనురాధమ్మ నామినేషన్ వేశారు. బత్తలపల్లి మండలం జడ్పీటీసీ స్థానానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున చల్లా మమత, తలారి ఉమా నామినేషన్ పత్రాలు సమర్పించారు. చెన్నేకొత్తపల్లి మండలం జడ్పీ స్థానానికి జనసేన పార్టీ తరఫున అధికారి అపర్ణ నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా మిగతా మండలాల నుంచి రెండో రోజు మరిన్ని నామినేషన్లు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

పురంలో రెండు వార్డులు ఏకగ్రీవం

.....రెండు వార్డులు కైవసం చేసుకున్న టిడిపి.






హిందూపురం: అక్టోబర్ 21 సీమ వార్త.హిందూపురం మున్సిపల్ పోరులో అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ , స్క్రూటీని ప్రక్రియ బుధవారం నాటికి ముగిసింది. హిందూపురం మున్సిపల్ ఎన్నికల్లో ఇద్దరు టిడిపి కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 7వ వార్డు టిడిపి అభ్యర్థి ఈశ్వరమ్మ పై నామినేషన్ దాఖలు వేసిన వైసిపి అభ్యర్థి రిహానా తన నామినేషన్ ఉపసంహరించుకోవడంతో టిడిపి అభ్యర్థి ఈశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. అలాగే 11వ వార్డు వైసిపి అభ్యర్థి షేక్ షాహినా నామినేషన్ దరఖాస్తు తిరస్కరణకు గురికావడంతో టిడిపి అభ్యర్థి షేక్ నౌజీయాబాను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు స్పష్టం చేశారు. దీంతో మున్సిపల్ పోరులో పురం టిడిపికి రెండు కౌన్సిలర్ స్థానాలు కైవసం చేసుకుంది. రెండు స్థానాలు పోటీ లేకుండా గెలుపొందించడంతో టీడీపీ మరింత ఉత్సాహంగా మిగిలిన అత్యధిక స్థానాలు కూడా కైవసం చేసుకుంటామని ఎమ్మెల్యే బాలకృష్ణ సహాయ ప్రతినిధులు, టిడిపి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

హిందూపురం చైర్‌పర్సన్ పీఠంపై వైసీపీ గురి.

..... బీఫారం సమర్పించిన షాజియా



హిందూపురం అక్టోబర్ 21 సీమ వార్త. హిందూపురం పురపాలక సంఘ చైర్‌పర్సన్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రక్రియలో ముందడుగు వేసింది. ఆ పార్టీ చైర్‌పర్సన్ అభ్యర్థి షాజియా బుధవారం ఎంసీఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో ఎన్నికల అధికారికి బీఫారాన్ని సమర్పించారు. పార్టీ నాయకులు శివతో పాటు ఇతర ముఖ్య నాయకులతో కలిసి కౌంటర్‌కు చేరుకున్న షాజియా, పార్టీ అందించిన బీఫారాన్ని అధికారికి అందజేశారు. దీంతో చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచేందుకు అవసరమైన ప్రక్రియలో మరో కీలక ఘట్టం పూర్తయింది.

బొమ్మనహాల్‌లో మొదటిరోజు ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ

మొత్తం 20 నామినేషన్ల స్వీకరణ.. వైఎస్సార్‌సీపీ 15, టీడీపీ 4, సిపిఐ 1





బొమ్మనహాల్, అక్టోబర్ 21 (సీమవార్త): బొమ్మనహాల్ మండలంలో ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. బుధవారం నిర్వహించిన నామినేషన్ల స్వీకరణలో మొత్తం 20 నామినేషన్లు స్వీకరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి. గోపాల్ నాయక్, ఎంపీడీవో విజయభాస్కర్, సీనియర్ అసిస్టెంట్ గౌరీ శంకర్ తెలిపారు. ఇందులో వైఎస్సార్‌సీపీ తరఫున 15, టీడీపీ తరఫున 4, సిపిఐ తరఫున 1 నామినేషన్ దాఖలైనట్లు వెల్లడించారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. ఎన్నికల నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, అభ్యర్థులు మరియు వారి వెంట వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.భద్రతా చర్యల్లో భాగంగా బొమ్మనహాల్ ఎస్సై నబీ రసూల్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు అమలు చేస్తూ, 144 సెక్షన్ విధించారు. నామినేషన్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు.ఎన్నికల ప్రక్రియలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా అధికారులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించారు. దీంతో మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నామినేషన్లు జరిగినట్లు అధికారులు తెలిపారు

మడకశిర మున్సిపల్ చైర్మన్ పదవిని అత్యధిక మెజారిటీతో గెలుచుకుంటాం: ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు

మున్సిపల్ చైర్మన్ స్థానం కేటాయింపుపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



మడకశిర అక్టోబర్ 21 సీమ వార్త పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సమావేశంలో మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ పదవిని కేటాయించినందుకు గాను జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మడకశిర మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కూటమి అభ్యర్థుల విజయంతో అత్యధిక మెజారిటీతో కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు మాట్లాడుతూ.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చిలకం మధుసూదనారెడ్డి, హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త నవీన్ నిశ్చల్, మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి , రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, ఆకుల ఉమేష్ జనసేన హిందూపూర్ ఇన్‌చార్జ్ పురుషోత్తం బీజేపీ నేత , కార్పొరేషన్ చైర్మన్లు, పలువురు కూటమి కన్వీనర్లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జడ్పీటీసీ అభ్యర్థిగా నాగేంద్రను ఖరారు చేసిన వైసీపీ - నేడే నామినేషన్ దాఖలు



రొద్దం, అక్టోబర్ 21 (సీమవార్త): రొద్దం మండలంలో వైసీపీ స్పీడ్ పెంచింది. జడ్పీటీసీ అభ్యర్థిగా కలిపి గ్రామానికి చెందిన నాగేంద్రను పార్టీ ఖరారు చేసింది. వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ అధ్యక్షతన రొద్దం మండల వైసీపీ శ్రేణులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కలిసి నేడు గురువారం పుట్టపర్తి జిల్లా కేంద్రంలో నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి నాగేంద్ర తెలిపారు. టీడీపీ అభ్యర్థి ఖరారులో ఆలస్యం కావడం తమ గెలుపునకు తొలిమెట్టు అని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి.

ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం.

ధర్మవరం వన్ టౌన్, టూ టౌన్ పోలీసుల ఘనమైన నివాళులు.



ధర్మవరం అక్టోబర్ 21 సీమ వార్త : ధర్మవరం ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ధర్మవరం వన్‌టౌన్, టూటౌన్ సీఐలు రెడ్డప్ప, జయ నాయక్ పేర్కొన్నారు. ధర్మవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద వన్‌టౌన్, టూటౌన్ సీఐలు రెడ్డప్ప, జయ నాయక్‌తో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు సమర్పించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు సమాజంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజా భద్రతే లక్ష్యంగా పనిచేసిన పోలీస్ అమరవీరుల సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. వారి త్యాగాలు పోలీస్ శాఖకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అమరవీరుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీస్ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా సంకల్పించారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం వన్‌టౌన్, టూటౌన్ సీఐలు రెడ్డప్ప, జయ నాయక్‌తో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి రోజు నామినేషన్ల నిల్



అమరాపురం అక్టోబర్ 21 సీమవార్త అమరాపురం మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినా కూడా మొదటి రోజు బుధవారం నామినేషన్లు వేయడానికి రాలేదని అధికారులు ఎంపీడీవో రామారావు తెలిపారు. ముఖ్యంగా ప్రత్యేక అధికారి సయ్యద్ హఫిజుల్లా, తహసిల్దార్ హనుమంతు, ఈ. ఓ.ఆర్. డి. ఎస్ ఎల్ ఎన్ ప్రసాద్, శ్రీనివాస్ మూర్తి తదితర అధికారులు మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ కోసం సిద్ధంగా ఉన్నా కూడా అభ్యర్థులు నామినేషన్లకు కావలసిన రికార్డులను సిద్ధం చేసుకోవడానికి అన్ని పార్టీల నాయకులు ప్రయత్నించడం కనబడింది. ముఖ్యంగా అమరాపురం ఎస్ఐ వలిభాష తమ సిబ్బందితో నామినేషన్ల సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు అన్ని ఏర్పాట్లను తమ సిబ్బందితో చేశారు. గట్టి బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు. మొదటిరోజు ఒక్క అభ్యర్థి కూడా నామినేషన్ దాఖలు చేయకపోవడం సమాచారం. నేడు అన్ని పార్టీల నాయకులు తమ నామినేషన్లను వేసే అవకాశం ఉంది. ప్రస్తుతం మండలంలో అధికార కూటమి, ప్రతిపక్ష వైకాపాతో పాటు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కూడా రంగంలో ఉండడానికి తమ యొక్క దరఖాస్తు ఫారాలను సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

ఎంపీటీసీ ఎన్నికల బరిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు..

తొలి రోజు ఎంపీటీసీ స్థానాలకు ఏడు నామినేషన్లు..





గాండ్లపెంట అక్టోబర్ 21 సీమ వార్త....మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం స్థానిక సంస్థల ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఏడు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి మోహన్‌రావు, సహాయ ఎన్నికల అధికారి రామకృష్ణ తెలిపారు. దాఖలైన నామినేషన్లన్నీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులవేనని అధికారులు వెల్లడించారు. ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు సమర్పించడంతో మండలంలో స్థానిక ఎన్నికల సందడి నెలకొంది. గాండ్లపెంట ఎంపీటీసీ జనరల్ స్థానానికి మొకిరా ఫయాజ్, గొడ్డు వెలగల ఎస్టీ స్థానానికి బుక్కే రవీంద్ర నాయక్, బుక్కే కళావతమ్మ, వేపరాల జనరల్ మహిళా స్థానానికి కవిత, కటారుపల్లి జనరల్ మహిళా స్థానానికి హేమలత, మల్లమీదపల్లి బీసీ స్థానానికి పోతినేని చలపతి నామినేషన్లు దాఖలు చేశారు. మరో ఇద్దరు అభ్యర్థులు కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్లు సమర్పించినట్లు అధికారులు తెలిపారు. వివిధ ఎంపీటీసీ స్థానాలకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడంతో ఎన్నికల ప్రక్రియపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఎన్నికల అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. అభ్యర్థులు నామినేషన్లు సమర్పించే సమయంలో ఎన్నికల నిబంధనలు పాటించేలా అధికారులు పర్యవేక్షించారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు కార్యాలయంలో తగిన చర్యలు తీసుకున్నారు.

పాత పాల్వంచలో వైభవంగా అమ్మవారి మహా అన్నదానం







పాత పాల్వంచలోని ఆంజనేయ స్వామి గుడి దగ్గర అమ్మవారి మండపం వద్ద నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఈ పవిత్ర సత్కార్యానికి 46వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ముత్యాల ప్రవీణ్ కుమార్ – శ్రీలత దంపతులు ముఖ్య అతిథులుగా విచ్చేసి, అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భక్తులకు స్వయంగా మహాప్రసాదాన్ని వడ్డించి సేవలో తరించారు. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా యాట బజార్ ప్రాంతానికి చెందిన పలువురు స్థానికులు మరియు యువకులు 46వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల ప్రవీణ్ కుమార్ – శ్రీలత గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈఅమ్మవారి దివ్య ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సిరిసంపదలతో మరియు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ బృహత్తర అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడానికి ఆర్థికంగా, శారీరకంగా తమ వంతు సహకారం అందించిన ప్రతి ఒక్క నిర్వాహకులకు, మరియు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు

దసరా పండుగ, శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా పాల్వంచలో పలు ప్రాంతాల్లో పూజల్లో పాల్గొన్న మాజీ చైర్మన్ కొత్వాల, కార్పొరేటర్ విమలాదేవి








పాత పాల్వంచ మైసమ్మతల్లి, సంజయ్ నగర్ శ్రీమహాలక్ష్మమ్మ దేవాలయాల్లో పూజలు చేసిన కొత్వాల దంపతులులి పాత పాల్వంచలో అన్నదానంలో పాల్గొన్న కొత్వాల పెద్దమ్మతల్లి ఎంతో మహిమ కలిగిన దేవత --- పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల పెద్దమ్మతల్లి ఎంతో మహిమ కలిగిన దేవత అనీ, నిత్యం మనందరమూ పూజించాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, ణజమీ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దసరా పండుగ, శ్రీదేవి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మంగళవారం కొత్వాల, పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు, కుటుంబసభ్యులు పాల్గొని, పూజలు చేశారు. పాత పాల్వంచ మైసమ్మతల్లి దేవాలయంలో ఆలయ పూజారి పురాణం పవన్ శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, కమిటీ సభ్యులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్, రౌతు మల్లేష్, కరుకుల సతీష్, వెలివేటి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు. స్పాంజ్ ఐరన్ సంజయ్ నగర్ లోని శ్రీ శ్రీమహాలక్ష్మమ్మ దేవాలయంలో జరిగిన పూజల్లో కొత్వాల దంపతులతో పాటు కంచెర్ల బాలకృష్ణ, కుమారులు, కొత్వాల ఉమా మహేశ్వరరావు, చల్లా లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. పాత పాల్వంచలో అన్నదానం అమ్మ యూత్ కమిటీ ఆధ్వర్యంలో సుమారు రెండు వేల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కట్టా సత్యనారాయణ, కట్టా మోహన్ కృష్ణ, ఏనుగుల వెంకటేశ్వర్లు, దామెర్ల వెంకటేశ్వర్లు, కంచర్ల రామారావు, దామర్ల హరి, గడ్డం నరేష్, బూసి శ్రీను, బొందిలా రాంబాబు, బండారు తేజ, బొందిలా బాలు, ఖ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా కూకట్‌పల్లిలో అలై బలై కార్యక్రమం...

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ రావుతో పాటు పాల్గొన్న నేత లు...





కూకట్పల్లి విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లిలో దసరా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్‌పల్లి రామాలయ ప్రాంగణం నందు నిర్వహించిన షమీ పూజ, రామలీల, రావణ దహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీ పట్టాభి రామచంద్రస్వామి వారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. దసరా పండుగ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన బంధుమిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులను రాజేశ్వరరావు ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూ సంప్రదాయబద్ధంగా 'అలాయ్ బలాయ్' నిర్వహించారు. అందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. విజయదశమి పండుగ చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక అని పండుగలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని, ఇలాంటి వేడుకల ద్వారా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషుల మధ్య ఆత్మీయత, అనుబంధాలు మరింత బలపడతాయని సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించుకోవాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆకాంక్షించారు.

విజయాలు, సుఖసంతోషాలు అందరికీ కలగాలి

వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శమీ పూజ.. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు



వరంగల్, అక్టోబర్ 21: ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు వెల్లివిరిసి, కుటుంబాల్లో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం సంఘం ప్రాంగణంలో శమీ పూజను సంప్రదాయబద్ధంగా నిర్వహించి పండుగ శోభను చాటారు. సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్ట స్థానం కలిగిన విజయదశమి పండుగను భక్తిభావంతో జరుపుకుంటూ, శుభం, విజయం, అభ్యున్నతికి ప్రతీకగా భావించే శమీ పూజలో సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. సంఘ సభ్యులతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం అభివృద్ధి సాధించాలని, సమాజంలో ప్రేమాభిమానాలు, ఐకమత్యం వెల్లివిరియాలని కోరుకున్నారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని, వాటిని పరస్పర ఆత్మీయతతో జరుపుకోవడం సామాజిక బంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఈ వేడుకలు చాటి చెప్పాయి. శమీ పూజతో విజయదశమి వేడుకలకు ఆధ్యాత్మిక శోభ చేకూరింది. ఈ కార్యక్రమంలో సంఘం ట్రెజరర్ సిద్ధూరి స్వామి రావు, జాయింట్ సెక్రటరీ పల్లెపాటి విద్యాసాగర్ రావు, ఈసీ సభ్యులు లింగంపెల్లి పాపారావు, తక్కళ్లపెల్లి అమృత రావు, పిన్నింటి వెంకటేశ్వర్ రావు, గంద్ర గోపాల్ రావు, గుజ్జ గోపాల్ రావు, స్పెషల్ ఇన్వైటీ పల్లెపాటి బాలకిషన్ రావుతో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పండుగ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...



కూకట్పల్లి విజయదశమి పండుగ సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుని మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ కి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు కూకట్ పల్లి నియోజకవర్గం బి ఆర్ యస్ పార్టీ కో ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి తదితరులు కె టి ఆర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి ఇంటిపై బీరు సీసాలతో దాడి.

చెన్నై కొత్తపల్లి అక్టోబర్ 21. సీమ వార్త.



చెన్నై కొత్తపల్లి మండలంలోని మండల కేంద్రంలో వైఎస్ఆర్ జడ్పిటిసి అభ్యర్థి రెడ్డి మీ గారి హేమలత ఇంటిపై బుధవారం గుర్తు తెలియని తాగుబోతులు బీరు సీసాలతో ఇంటిపైకి విషయాలు. వారు కరెంటు పోవడంతో. మనుషుల్ని గుర్తుపట్టలేకపోయారు. వైఎస్ఆర్సిపి తరఫున జడ్పిటిసి అభ్యర్థిగా రెడ్డిం గారి హేమలత జడ్పిటిసి అభ్యర్థిగా కొచ్చేరులో నామినేషన్ ఈరోజు వేశారు ఓరో లేక ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దాడికి తెగబడుతున్నారు. మాకి ఎలక్షన్ అయిపోయే వరకు రక్షణ కల్పించాల్సిన అవసరం పోలీసులుది ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు.

ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసుల విధులు..!!

-మొదటిపేజీ తరువాయి

ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసు సేవలు కీలకం. పోలీసులు, జిల్లా యంత్రాంగం సమన్వయం చేసుకొని పనిచేసి రాబోయే ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కృషి చేయాలి. పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరుపున ఎళ్లవేళలా అండగా ఉంటాం. కారుణ్య నియమకాలు, ఇతర బెన్ఫిట్స్ ...ఇలా ఏదైనా పరిష్కారానికి కృషి చేస్తాం.

దేశ రక్షణ, భద్రత కోసం విధి నిర్వహణలో అశువులుబాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమైన దేశవ్యాప్తంగా 2025-2026 సంవత్సరంలో అసాంఘిక శక్తులతో పోరాడి 154 మంది పోలీసులు వారి ప్రాణాలను బలిదానం ఇచ్చారు. అందులో మన రాష్ట్రం లో ఒకరు ఉన్నారు. జిల్లాలో కూడా అనారోగ్యం, సహజ మరణం, తదితర కారణాలతో 10 మంది పోలీసులు, ఇద్దరు హోంగార్డులు చనిపోయారు. వీరందరికీ పేరు పేరున, జోహార్లు అర్పించారు. వీరి త్యాగాలు మరువలేనివి, కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకు సాగాలని కోరారు. రాబోవు రోజులో కూడా అమరవీరులను ఇలానే స్మరిస్తూ ముందుకు సాగుదామని ఐజిపి, ఎస్పీలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయష్ కుమార్ అదనపు ఎస్పీలు ఎం.నాగభూషణం (పరిపాలన), ఇలియాస్ బాషా (ఏ.ఆర్), అనంతపురం రూరల్ సబ్ డివిజన్ ఏఎస్పీ అశ్విన్ మణిదీప్,అనంతపురం డీఎస్పీ పి.కరుణాకరరావు, డిపిఓ ఏ.ఓ రవిరాంనాయక్ , సి.ఐ లు క్రాంతి కుమార్, వలీ బాషా, మురళీకృష్ణ, ఎస్పీ సీసి ఆంజనేయ ప్రసాద్, ఆర్ఐలు పవన్ కుమార్, మధు, జిల్లి పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ఎస్ఐ జాఫర్, ఆర్ఎస్ఐ బాబ్జాన్, డిపిఓ బి సూపరింటెండెంట్ ప్రసాద్, పోలీసు అమరవీరుల కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.

పెషేంట్ కు సంతృప్తి కరమైన వైద్యం అందాలి..!!



-మొదటిపేజీ తరువాయి

ఎమర్జెన్సీ కేసులు వస్తే మానవత్వంతో వారికి మెరుగైన ట్రీట్మెంట్ ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతూ పారిశుద్ధ్యం మెరుగుపరచాలన్నారు. డస్ట్ బిన్ లలో ఎప్పటికప్పుడు చెత్తను తీసివేసి శుభ్రపరచాలన్నారు. పేషంట్లకు మంచినీటి సమస్య తలెత్తకుండా ఆర్వో ప్లాంట్స్ కండిషన్ గా ఉండేటట్లు చూడాలన్నారు. పేషెంట్లకు మందుల సమస్యల తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం సరఫరా చేసిన మందుల వివరాలన్నీ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి 24 గంటలు పని చేసేటట్లు చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపు 2 వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారని వీరందరూ సమన్వయంతో పనిచేసి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఆసుపత్రిలో సెక్యూరిటీ సమస్య లేకుండా అవసరమైన చోటల్లా తప్పకుండా సెక్యూరిటీ ఉండేటట్లు చూడాలన్నారు. ముఖ్యంగా మార్చురీ నందు సెక్యూరిటీ ఉండేటట్లు చూడాలన్నారు. సీసీటీవీ కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా చూడాలన్నారు. ఆపరేషన్ థియేటర్ నందు లైటింగ్ మరియు ఏసీ సమస్య తలెత్తకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కరెంటు లేని సమయంలో జనరేటర్ పని చేసే విధంగా చూడాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గత మీటింగ్ కు సంబంధించి అజెండాతో పాటు పలు అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి మరియు డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిజిహెచ్ సూపరింటెండెంట్, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దసరా పర్వదినం సందర్భంగా పెద్దమ్మతల్లి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల, కార్పొరేటర్ విమలాదేవి కుటుంబసభ్యులు

తెలంగాణా ప్రజలకు ముఖ్యమైన దసరా పండుగ సందర్భంగా మంగళవారం పాల్వంచ మండలం పరిధి జగన్నాధపురం – కేశవాపురం గ్రామాల్లో కొలువై వున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మతల్లి గుడి) లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, ణజమీ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు, కుటుంబసభ్యులు పూజల్లో పాల్గొన్నారు. దసరా పండుగ సందర్భంగా పెద్దమ్మతల్లిని వేలాది మంది భక్తులు దర్శించుకొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, కుమార్తె సీతాల అనూష, కుమారుడు కొత్వాల శివేంద్ర వినయ్, కుటుంబసభ్యులు, నాయకులు చింతా నాగరాజు, గంధం నరసింహారావు, గంధం సతీష్, బూసి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బిజెవైఎం జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా కసిరెడ్డి సింధూరెడ్డి

శేరిలింగంపల్లి బిజెపి చందానగర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్, బిజెవైఎం తెలంగాణా మాజీ ఉపాధ్యక్షురాలు కసిరెడ్డి సింధూరెడ్డిని బిజెవైఎం జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా నియమించారు. ఈ విషయాన్ని బిజెవైఎం జాతీయ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు డాక్టర్ హేమాంగ్ జోషీ మంగళవారం నాడు ప్రకటించారు. తెలంగాణకు చెందిన యువ మహిళా నాయకురాలికి జాతీయ స్థాయిలో గుర్తింపు ఇచ్చిన అగ్రనాయకత్వం నిర్ణయాన్ని పలువురు అభినందించారు. నా పూర్తి సమయాన్ని పార్టీ అభివృద్ధి కోసం ఇస్తా –కసిరెడ్డి సింధూరెడ్డి... పార్టీ నాపై నమ్మకం ఉంచి కార్పొరేటర్ గా అవకాశం ఇచ్చింది.